RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :297 ఆదివారం , ఫిబ్రవరి 22, 2026, పేజీలు -20 వెల :5/-

## ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ షెడ్యూల్ విడుదల

తెలంగాణ పత్రిక ప్రతినిధి : తాజా టైమ్‌టేబుల్ ప్రకారం పదో తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ఏప్రిల్ 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం ఫిఫ్ట్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం షిఫ్ట్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సాగనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 28 నుంచి మే 5వ తేదీ వరకు ఇంటర్నల్స్, ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి.

# నేను పార్టీ అధ్యక్షుడిని అయ్యే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉంది

### పార్టీలో కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని తెలిపిన రేవంత్ రెడ్డి

- నేతలందరినీ కలిసి తన ఆలోచన చెప్పి వారిని ఒప్పించానన్న ముఖ్యమంత్రి
- అందరి కృషి వల్ల తెలంగాణలో పార్టీ తిరిగి పుంజుకున్నదన్న ముఖ్యమంత్రి



తెలంగాణ పత్రిక ప్రతినిధి : తాను టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీలో కూడా కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని, నేతలందరినీ కలిసి తన ఆలోచన చెప్పి వారిని ఒప్పించానని గుర్తుచేసుకున్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన ఏపీ,తెలంగాణ డీసీసీ అధ్యక్షుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిం చారు. కాంగ్రెస్ పార్టీలో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువ రించే స్వేచ్ఛ ఉందని అన్నారు - మిగతా2లో

# ఢిల్లీ నుంచి మీరట్‌కు కేవలం 58 నిమిషాల్లోనే

### కారిడార్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మీరట్‌లో పర్యటించి సుమారు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో భాగంగా 82 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ 'నమో భారత్' రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్కారిడార్‌ను పూర్తిస్థాయిలో జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ 'మీరట్ మెట్రో' సేవలను కూడా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. తాజా ప్రారంభోత్సవంతో ఢిల్లీలోని సారాయ్ కాలే ఖాన్ నుంచి మీరట్‌లోని మోదీపురం వరకు ప్రయాణ సమయం కేవలం 58 నిమిషాలకు తగ్గనుంది. ఇంతకు ముందు ఈ ప్రయాణానికి దాదాపు మూడు గంటల సమయం పట్టేది. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో - మిగతా2లో

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాస రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి : జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ మీడియా అకాడమి కట్టుబడి ఉందని చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు తెలంగాణ మీడియా అకాడమిలోని కాన్ఫరెన్సు హాలులో 2వ పాలకమండలి సమావేశం చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. - మిగతా2లో



2లో

# స్వావలంబనతోనే అభివృద్ధి సాధ్యం

# అవినీతి నిరూపిస్తే వెంటనే రాజీనామా

### కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హెచ్చరిక



తెలంగాణ పత్రిక ప్రతినిధి : కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ పై కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను అవినీతిలో కింగ్ అన్నారని తన పై ఏ ఒక్క అవినీతి బయటపడినా స్పీకర్ ఫార్మాట్ లో రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. కామారెడ్డిలో మీడియాతో మాట్లాడిన ఆయన - మిగతా2లో

# అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

తెలంగాణ పత్రిక ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, - మిగతా2లో




## మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు



2లో

# రాష్ట్ర ప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన సిసిఐ



తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాష్ట్రంలో ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనసాగనున్న పత్తి కొనుగోళ్లు కొనసాగు తాయని,ఈ అవకాశాన్ని పత్తిరైతులు వినియోగించు కోవాలని రాష్ట్ర వ్యవసాయ - మిగతా2లో

## గ్రామీణ ప్రాంతాల్లో గడచిన 12 ఏండ్లల్లో ఒక్క ఇల్లు కూడా లేదు

- కనీసం ఈ ఏడాదిలోనైనా 3 లక్షల ఇండ్లు మంజూరు చేయండి
- పేదల సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పం
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు మంత్రి పొంగులేటి విజ్ఞప్తి



తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా 2014-23 వరకు దాదాపు పది సంవత్సరాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పేదల ఇండ్ల నిర్మాణం - మిగతా2లో

## క్యాతన్‌పల్లిలో బిఆర్ఎస్ జెండా ఎగరేస్తాం

### మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్




తెలంగాణ పత్రిక ప్రతినిధి : జిల్లాలోని క్యాతనపల్లిలో బాల్క సుమన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం బీఆర్ఎస్, - మిగతా2లో

## నెలఖరు వరకు తెలంగాణలో పత్తి కొనుగోళ్లు

### ప్రభుత్వం విజ్ఞప్తితో సిసిఐ నిర్ణయం




తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణలో ఈ నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు చేయనున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విజ్ఞప్తితో సీసీఐ నిర్ణయం తీసుకుంది. - మిగతా12లో

## మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతి



తెలంగాణ పత్రిక ప్రతినిధి : మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క అన్నారు. వారిని ఆర్థికంగా స్థితిమంతులుగా చేయడానికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయవంతంగా - మిగతా12లో

## ఢిల్లీ నుంచి మీరట్‌కు కేవలం 58 నిమిషాల్లోనే

-మొదటిపేజీ తరువాయి

గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే మీరట్ మెట్రో, దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలవనుంది. మరో విశేషమేమి టంటే, ఒకే రైల్వే ట్రాక్‌పై రీజనల్ రైలు (నమో భారత్), లోకల్ మెట్రో (మీరట్ మెట్రో) నడవడం దేశంలో ఇదే తొలిసారి. ఈ కొత్త విధానం పట్టణ రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రద్దీ తగ్గడంతో పాటు పర్యావరణ హితమైన రవాణాకు మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వం తెలిపింది.

## అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

-మొదటిపేజీ తరువాయి

అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారతదేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు. మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. అమెరికా దేశం నుంచి ఈ పంటలను దిగుమతి చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రైతులకు సంబంధించిన ఓ కార్యక్రమానికి హరీశ్‌రావు శనివారం హాజరయ్యారు. వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న యాంత్రిక పరికరాలను ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ సర్కార్ రైతు భరోసా రావడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. కేవలం 12 గంటల పాటే విద్యుత్ సరఫరా ఇస్తున్నారని, ఎరువులు సకాలంలో అందడం లేదని చెప్పుకొచ్చారు. అన్నదాతల సమస్యలను త్వరలో జరిగే రాష్ట్ర బ్జడెట్ సమావేశాల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేసే రైతులకు వ్యవసాయ పనిముట్లు, డ్రోన్లు, ట్రాక్టర్లు సబ్సిడీకి ఇచ్చే విధంగా బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## స్వావలంబనతోనే అభివృద్ధి సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే స్వావలంబన సాధించడం అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దీనికోసం సెమీకండక్టర్ చిప్‌ల తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని తెలిపారు. హెచ్‌సీఎల్ గ్రూప్, ఫాక్స్‌కాన్ కలిసి ఉత్తర్‌ప్రదేశ్‌లోని జేవర్‌లో ఏర్పాటు చేయనున్న సెమీకండక్టర్ పరిశ్రమకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. 'వికసిత భారతానికి 'మేడ్ ఇన్ ఇండియా' చిప్‌లు ఎంతో ముఖ్యం. కరోనా సమయంలో చిప్‌ల సరఫరా వ్యవస్థ దెబ్బతినడంతో.. అనేక ఆర్థిక వ్యవస్థల అభివృద్ధి నిలిచిపోయింది. వివిధ కర్మాగారాల్లో పనులు ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో చిప్‌ల తయారీలో స్వావలంబన సాధించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత దశాబ్దంలో సాంకేతికపరంగా మనం తీసుకుంటున్న చర్యలు.. 21వ శతాబ్దంలో దేశ శక్తిసామర్థ్యాలకు పునాదులు అవుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. హెచ్‌సీఎల్ గ్రూప్, ఫాక్స్‌కాన్ సంస్థలు కలిసి జేవర్‌లో 'ఔట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్' (ఓఎస్‌ఏటీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నాయి. దీని కోసం రూ.3,700 కోట్ల పెట్టుబడిని ప్రకటించాయి. 2028 నాటికి ఇది అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ పరిశ్రమ 3,500 ఉద్యోగాలు సృష్టిస్తుందని అంచనా. ఈ ప్లాంట్ నెలకు 3.6 కోట్ల చిప్‌ల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

## క్యాతన్‌పల్లిలో బిఆర్ఎస్ జెండా ఎగరేస్తాం

-మొదటిపేజీ తరువాయి

శనివారం బీఆర్ఎస్, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధు,చందర్, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలవేని శంకర్ మాట్లాడారు. క్యాతన్‌పల్లి మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని అన్నారు.తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తున్నాడని ఆరోపించారు.క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులలో బీఆర్ఎస్, సీపీఐ కూటమి 14వార్డులు గెలుచుకోగా ప్రజాస్వామ్య బద్ధంగా జరుగవలసిని చైర్మన్ ఎన్నికను మంత్రి వివేక్, ఎంపీ వంశీ అడ్డుకుంటు న్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ డమ్మీ కమిషన్ మారిందని, బాల్క సుమన్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులపై మంత్రి వివేక్ ప్రోద్భలం తో పోలీసులు అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపించారు. క్యాతన పల్లి మున్సిపాలిటీ చేజిక్కించు కావాలన్న కుట్రలతో బీఆర్ఎస్, సీపీఐ కూటమి కౌన్సిలర్లను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి వివేక్ ఆదేశాలతో సింగరేణి అధికారులు క్యాతన పల్లి మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ భీమాగౌడ్ ఇంటిపై దాడి చేసి, కుటుంబసభ్యులపై దౌర్జన్యం చేశారని తెలిపారు. భీమాగౌడ్ తో కుటుంబానికి బీఆర్ఎస్ తరపున అండగా ఉంటామని వెల్లడించారు.

## మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు!

-మొదటిపేజీ తరువాయి

దేశంలో బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. ఈ వారం మధ్యలో కాస్త తగ్గుముఖం పట్టిన పసిడి, శనివారం ఉదయం మరోసారి పెరిగింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరల్లో స్వల్ప పెరుగుదల నమోదైంది. తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్య నగరాలైన హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం (10 గ్రాములు) ధర రూ.1,57,380 వద్ద స్థిరపడింది. ఇక ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.1,44,260గా ఉంది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ కథనం ప్రకారం, శుక్రవారంతో పోలిస్తే 24 క్యారెట్ల బంగారం పై రూ.880, 22 క్యారెట్లపై రూ.800 మేర పెరిగింది. దేశంలోని ఇతర నగరాల్లోనూ ఇదే ధోరణి కనిపించింది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,57,520 ఉండగా, ముంబైలో రూ.1,57,370, చెన్నైలో రూ.1,57,300గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకుంటున్న పరిణామాలే బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలు, డాలర్ విలువలో మార్పులు, ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షిత మైన పెట్టుబడిగా భావిస్తున్నారు.

# నేను పార్టీ అధ్యక్షుడిని అయ్యే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉంది

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీలో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీలో లేదని వెల్లడించారు. మనలో మనం కొట్టుకుంటే పార్టీలో కష్టపడి పనిచేసే లక్షలాది మంది కార్యకర్తలకు అన్యాయం చేసినట్లు అవుతుందని అన్నారు. అందరి కృషి వల్లే తెలంగాణలో పార్టీ తిరిగి పుంజుకున్నదని అన్నారు. డీసీసీ అధ్యక్షులుగా బాగా పనిచేసిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చామని, ఎమ్మెల్యే టిక్కెట్లు రాని వారికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన మరో అరవై మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి వెల్లడించారు. పార్టీలో అందరి పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని హెచ్చరించారు. పార్టీ కోసం శ్రమించే వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. మెరిట్ ప్రకారమే పార్టీలో అవకాశాలు వస్తాయన్నారు. డీసీసీ పదవి ఎంతో విలువైనదని, దీనిని ఏమాత్రం దుర్వినియోగం చేసుకోవద్దని హితవు పలికారు. మంచి ప్రతిభ కనబరిస్తే ఆ తర్వాత ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి కూడా కావొచ్చని అన్నారు. నాయకులు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం వేల కోట్ల రూపాయలను ఆ రోజుల్లోనే త్యాగం చేశారని, జవహర్ లాల్ నెహ్రూ జైల్లో ఉన్నారని తెలిపారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలోని 8 జిల్లాలకు చెందిన జర్నలిస్టులకు శిక్షణా కార్యక్రమాలు, వివిధ అంశాలపై 7 వర్క్ షాప్ లు, 12 మంది సీనియర్ జర్నలిస్టులు చేసిన సేవలను రాబోయే తరాలకు తెలియపర్చాలనే ఉద్దేశ్యంతో వారి జీవితాల పై మోనోగ్రాఫ్స్ ముద్రించినట్లు ఆయన తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం లో భాగంగా విడతల వారీగా 120 మంది మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం, 5 సంవత్సరాల కాల పరిమితితో నెలకు 3 వేల రూపాయల పెన్షన్ సదుపాయం కల్పించినట్లు ఆయన వివరించారు. అదే విధంగా అనారోగ్యం, ప్రమాదాలకు గురైన 19 మంది జర్నలిస్టులకు ఆర్థిక సహాయం చేశామన్నారు. అకాడమి భవన నిర్వహణలో భాగంగా 250 మంది సీటింగ్ కెపాసిటీ గల ఆడిటోరియం అదదెకు ఇవ్వడానికి సమావేశంలో చర్చించగా కమిటీ సభ్యులు తమ ఆమోదం తెలుపడం పట్ల కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వర్కింగ్ కౌన్సిల్ సభ్యులు మీడియా అకాడమి భవన నిర్వహణలో భాగంగా ఆడిటోరియం అద్దెకు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేస్తునే ఈ విధానం పూర్తిగా ఆన్ లైన్ విధానం ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా మీడియా అకాడమి వెబ్ సైట్లో ఆయా తేదీలు, సమయ పాలనని పొందుపర్చాలని సూచించారు. అప్పుడే పూర్తి పారదర్శకత చేకూరుతుందని వారు వెల్లడించారు. అందుకోసం ప్రభుత్వ ఆధీనంలోని రవీంద్రభారతి, జె.ఎన్.టి.యూ సురవరంప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయాకు సంబంధించిన విధి, విధానాలను అధ్యయనం చేసి అదదెకు సంబంధించిన విధి విధానాలను రూపొందిం చాలని మీడియా అకాడమి కార్యదర్శికి సూచించారు. ఈ పాలక మండలి సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ శ్రీమతి సి.హెచ్. ప్రియాంక, ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం డిపార్టుమెంట్ హెడ్ డాక్టర్ సతీష్ కుమార్ తల్లాడి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయ జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ ఇంచార్జి హెడ్ డా. సునిల్ కుమార్ పోతన, దూరదర్శన్ కేంద్ర ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి ఎ. చాందిని, ఆల్ ఇండియా రేడియే ప్రోగ్రామ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. రమేష్ సుంకసారి, స్పెషల్ గెస్ట్ వీర నారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం జర్నలిజం డిపార్టుమెంట్ హెడ్ బి.వి. కృష్ణాజీరావు, తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిరూపిస్తే వెంటనే రాజీనామా

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి ఓడిపోయిన కామారెడ్డిలో షబ్బీర్ అలీ అన్నీ తానే అంటున్నారని చెప్పుకొచ్చారు. తనను కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్, జడ్పీటీసీ చేశామని అన్నారని.. ఆయన కామారెడ్డికి చేసిందేమీ లేదని విమర్శించారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన అవకాశంతో తాను కాంగ్రెస్ నుంచి గతంలో గెలిచానని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి ప్రస్తావించారు. 'వైఎస్ రాజశేఖర్ రెడ్డి నా రాజకీయ గురువు. నువ్వు మా తండ్రి వద్ద చేతులు కట్టుకుని నిలబడ్డావ్. నువ్వు కట్టిన ఐదు అంతస్తుల భవనానికి మున్సిపల్ అనుమతి లేదు. ఈ నియోజకవర్గం నీ సొంతం కాదు. నీవల్లే నేను కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చాను. అసెంబ్లీలో హుందాగా ఉండాలని మాట్లాడిన నన్ను ఇలా చీప్‌గా మాట్లాడేలా చేశారు. నాపై నిందలేస్తే ఎలా ఉంటుందో ఈ రోజు చూశారు. ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది. నాపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎస్పీకి ఫిర్యాదు చేశా. మా వాళ్లు ఎవరూ రావద్దని నేను చెబితే మీరు వేలాదిగా తరలిరావాలని మెసేజ్‌లు పెట్టారు. రేపటి నుంచి గ్రామాలకు వస్తా, ఎవరు అడ్డుకుంటారో చూస్తా. బాన్సువాడలో గొడవ జరిగితే మేం మాట్లాడి సద్దుమణిగేలా చేశాం' అని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి తెలిపారు. 263 ఎకరాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఎలాంటి అక్రమాలు లేవు. నేను ఒక్క గజం అమ్మినా నిరూపించాలని వెంకటరమణా రెడ్డి సవాల్ విసిరారు. 'దొంగలెవరో ప్రజలకు తెలుసు. నాకేం జరిగినా సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత. రేపటి నుంచి యుద్ధమే. ఇది సీఎంకు, నాకూ మధ్య యుద్ధం. కలెక్టర్ వద్ద కూర్చుందాం. కాలేజీ కమిటీ పేరిట ఎఫ్‌డీలు ఉన్నాయి. అరోరా ఇంజినీరింగ్ కాలేజీలో జరిగిన అక్రమాలపై పోరాడాం. తెలంగాణ యూనివర్సిటీని కామారెడ్డిలో పెట్టమని కోరాం. అప్పుడు మంత్రిగా ఉన్న షబ్బీర్ అలీ ఏం చేశారు. తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకోం. సోమవారం కలెక్టర్ వద్దకు వెళ్దాం. నాపై ఒక్క తప్పు తేలినా కాళ్లు పట్టుకుంటా, పదవి వదులుకుంటా. రమ్మంటే సీఎంఓకు వస్తా' అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ కాలేజీ భూముల్లో ఒక్క ఇంచు తేడా వచ్చిన రాజీనామా చేస్తానన్నారు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి. దొంగ ఎవరో దొర ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ఇన్ని రోజులు ప్రశాంతంగా ఉన్న కామారెడ్డిని రణరంగంగా మార్చారని ఫైర్ అయ్యారు. తనను చంపుతామని బెదిరించారని..ఇవాళ ఆ పనిచేశారని ఆరోపించారు. తాను పిలిస్తే వేలమంది రోడ్లమీదకు వచ్చేవాళ్లు.. అపుడు పరిస్థితి ఎలా ఉండేదని ప్రశ్నించారు వెంకటరమణా రెడ్డి. తాను తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పారు. రేపటి నుంచి గ్రామాల్లో తిరుగుతా. ఇక యుద్ధ వాతారణమేనని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి హెచ్చరించారు. తనపై ఏం జరిగినా ప్రభుత్వానిది, సీఎందే బాధ్యత అనిచెప్పారు. ఇవాళ కారు బోల్తా పడింది రేపు మీ ప్రభుత్వం కూడా బోల్తా పడుతుందన్నారు. తమ కుటుంబంపై వచ్చిన ఆరోపణల విషయంలో తన నిజాయితీ నిరూపించుకునేదాక ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటి వరకు కామారెడ్డిలో ఏది జరిగిన భరించా ఇక నుంచి భరించే ప్రసక్తే లేదన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన సిసిఐ

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కోరినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. పొడిగించిన గడువును వినియోగించుకొని పత్తిని అమ్ముకోవాలని పత్తి రైతులను మంత్రి తుమ్మల కోరారు.రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు, రాష్ట్రంలోని పత్తి రైతులకు ఇబ్బంది కలగకుండా, ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లను కొనసాగించాలని సీసీఐ అంగీకరించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. రైతుల ప్రయోజనాలను ప్రాధాన్యంగా తీసుకొని కొనుగోళ్ల గడువును పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఈ సీజన్‌లో పత్తి సాగు ఆలస్యంగా ప్రారంభమవడంతో దిగుబడులు కూడా ఆలస్యంగా మార్కెట్‌కు వస్తున్నాయి. ఈ వాస్తవ పరిస్థితిని కేంద్రానికి వివరిస్తూ కొనుగోళ్ల గడువును పొడిగించాలని మంత్రి గారు కోరారు. అలాగే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో రాష్ట్ర పరిస్థితిని వివరించి, రైతులకు నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 45.32 లక్షల ఎకరాలలో పత్తిని సాగు చేయగా, 28.29 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఇప్పటివరకు 8,80,053 మంది రైతుల నుంచి రూ.12,823 కోట్ల విలువైన 16.15 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని సీసీఐ కొనుగోలు చేసింది. అదేవిధంగా ఇప్పటివరకు మార్కెట్ ద్వారా 2.24 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యత ప్రమాణాలు లేని పత్తిని కోనుగోలు చేయడం జరిగింది. అయినప్పటికీ రాష్ట్రంలో ఇంకా 9.99 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి రైతుల వద్ద ఉందని మార్కెటింగ్ అధికారులు అంచనా వేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కొత్తగా తీసుకొచ్చిన కపాస్ కిసాన్ పై మొదట రైతులు మరియు జిన్నర్ల నుండి వ్యతిరేకత వచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన యాప్ కి రాష్ట్ర ప్రభుత్వం సపోర్టు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దీంతో ఈ యాప్ ద్వారా రైతులు క్యూలలో నిలబడే అవకాశం లేకుండా, సమయపాలన పాటిస్తూ, రైతులకు దగ్గరలోని పత్తి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకునే అవకాశం కలగడంతో పాటు, పత్తి కొనుగోళ్లను రెగ్యులేట్ చేస్తూ, పారదర్శకంగా కొనుగోళ్లను చేపట్టే వెసులుబాటు కలిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతులకు సమయానికి ఎరువుల పంపిణీకి తమ సర్కారు మొబైల్ యూరియా బుకింగ్ యాప్ ని తీసుకొచ్చిందన్నారు. తద్వారా యూరియా బ్లాక్ మార్కెటింగ్ అరికట్టడంతో పాటు అధిక నిల్వలను నియంత్రిస్తూ పారదర్శక పంపిణీ వ్యవస్థ అమల్లోకి వచ్చిందన్నారు. పంట పూర్తిగా మార్కెట్‌కు రాకముందే సీసీఐ వారు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తారనే సమాచారంతో రైతుల్లో ఆందోళన నెలకొందని, నాణ్యమైన పత్తిని ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందనే భయం రైతుల్లో ఉన్న నేపథ్యంలో, మరో 30 రోజులు కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని మంత్రి తుమ్మల సీసీఐను ప్రత్యేకంగా కోరారు. రాష్ట్రంలోని ప్రతి పత్తి రైతు తన పంటను పూర్తిగా విక్రయించే వరకు కొనుగోలు కేంద్రాలను తెరిచి ఉంచాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సీసీఐ సీఎండీ శ్రీ లలిత్ కుమార్ గుప్తా మరియు కేంద్ర వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి సంజయ్ కుమార్‌లకు మంత్రి ఆదేశాలతో వ్యవసాయశాఖ సెక్రటరీ లేఖ రాశారు.

# గ్రామీణ ప్రాంతాల్లో గడచిన 12 ఏండ్లల్లో ఒక్క ఇల్లు కూడా లేదు

-మొదటిపేజీ తరువాయి

దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేదల సంక్షేమాన్ని విస్మరించిన ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాలల్లో కేంద్రం నుండి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాలకు ఇండ్లు మంజురు చేయాలని గడిచిన రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తి చేస్తూనే ఉన్నాం. కానీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రావడం లేదు. కనీసం ఈ ఆర్థిక సంవత్సరంలో నైనా గ్రామీణ ప్రాంతాలకు 3 లక్షల ఇండ్లు మంజురు చేయాలని కేంద్రాన్ని కోరారు. కేంద్ర వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం హైదరాబాద్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గృహ నిర్మాణానికి సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో గృహ నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పది సంవత్సరాలలో సంవత్సరానికి కనీసం పదివేల ఇండ్లను కూడా నిర్మించ లేదు. పైగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రెండేళ్ల క్రితం రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజురు చేయడం జరిగింది.

# సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన జిందం కళా చక్రపాణి: జిల్లా అధికారులతో మర్యాదపూర్వక భేటీ





**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిందం కళా చక్రపాణి శుక్రవారం జిల్లా ఉన్నతాధికారులను మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరీమ అగర్వాల్‌ను కలిసి, పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రాథమిక చర్చలు జరిపారు.అనంతరం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితేను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై చర్చించారు. ఈ పర్యటన లో చైర్‌పర్సన్ వెంట మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా మరియు వైస్ చైర్మన్ దార్ల సందీప్ ఉన్నారు. పట్టణంలోని సివిక్ పనులు, మున్సిపల్ పాలన మరియు ప్రజలకు అందించే సేవలలో మరింత పారదర్శకతను తీసుకురావడానికి అధికారుల సహకారం కావాలని చైర్‌పర్సన్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు కూడా పాల్గొని, తమ తమ వార్డుల్లో ఉన్న పెండింగ్ సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణ గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# మరణ గండంగా మారిన నల్లగుంట రోడ్డుకు శాశ్వత పరిష్కారం

**- నూతన సర్పంచ్, వార్డు సభ్యుడి చర్యలతో ప్రజల్లో ఆనందం**

**దమ్మపేట, ఫిబ్రవరి 21, తెలంగాణ పత్రిక**



దమ్మపేట మండల కేంద్రంలో నల్లగుంట ఎన్నో సంవత్సరాలుగా ప్రమాదాలకు నిలయంగా మారి ద్విచక్ర వాహనదారులకు భయానకంగా మారిన నల్లగుంట రోడ్డు సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ప్రభుత్వాలు, ఆర్ అండ్ బి శాఖలు పట్టించుకోకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పరిస్థితి అంత దారుణంగా ఉండేది కాబట్టి "నల్లగుంట రోడ్డు అంటే మరణ గండమే"అనే అభిప్రాయం స్థానికుల్లో ఏర్పడింది. రోడ్డుపై గుంతలు, ఇరుకైన మార్గం, పక్కభాగాల్లో మట్టికొరత కారణంగా ద్విచక్ర వాహనాలు తరచూ అదుపు తప్పి పడిపోవడం సాధారణంగా మారింది. ఎదురుగా భారీ వాహనాలు వస్తే ప్రమాదం తప్పదనే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై గతంలో ఎన్నో పత్రికా కథనాలు వెలువడినా సరైన చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు నిరాశకు గురయ్యారు. అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, తాజాగా ఎన్నికైన దమ్మపేట గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ సమస్యను ప్రత్యేకంగా గుర్తించి వెంటనే చర్యలు చేపట్టారు. 14వ వార్డు సభ్యుడు ధారా రాము ప్రజా సేవా దృక్పథంతో ముందుండి పనులను పర్యవేక్షిస్తూ రోడ్డు మరమ్మత్తులు చేపట్టించారు. రోడ్డు గుంతలను పూడ్చడం, ఇరువైపులా మట్టిని సమతలీకరించడం, వాహనాల రాకపోకలకు అనుకూలంగా మార్గాన్ని సరిచేయడం వంటి పనులు పూర్తి చేయడంతో ప్రస్తుతం ద్విచక్ర వాహనదారులు సురక్షితంగా ప్రయాణిస్తున్నారు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ మరియు వార్డు సభ్యుడిని అభినంది స్తున్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడమే నిజమైన ప్రజా సేవ అని స్థానికులు పేర్కొంటూ, ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బోధన్ సబ్ కలెక్టర్ ఆఫీస్ లో బిజెపి పార్టీ అభ్యర్థి గుంత అబ్బవ.33.వ వార్డు ఆమె ఈరోజు సబ్ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది

**తెలంగాణ పత్రిక. రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం ఫిబ్రవరి 21..**



బోధన్ పట్టణంలోని మున్నా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బిజెపి అభ్యర్థులు ఈరోజు బోధన సర్టిఫికెట్ ఆఫీస్ లో ప్రమాణ స్వీకారం చేశారు. గుంత అబ్బవ బిజెపి అభ్యర్థి కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ప్రమాణం చేయడం జరిగింది ప్రత్యక్షంగా గాను పరోక్షంగా గాను ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా పనిచేస్తారని ప్రమాణం చేయడం జరిగింది. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని తనువార్డులో ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని ఆమె మాట్లాడారు

# తల్లిదండ్రుల భాగస్వామ్యం తోటే విద్యార్థుల ప్రగతి సాధ్యం

**- విద్యార్థులను పాఠశాలకు హాజరు అయ్యే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలి.**
**- ఇంటి వద్ద కూడా సాధన కొనసాగించేలా చర్యలు తీసుకోవాలి**
**- విద్యార్థుల ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ అవసరం**
**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 21 ఫిబ్రవరి**



తల్లిదండ్రుల భాగస్వామ్యం తోటే విద్యార్థుల ప్రగతి సాధ్యం అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం చిన్నశంకరంపేట్ మండలం సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు.ఏ ఏ సబ్జెక్టు ను ఏ విధంగా చదవాలో వివరించారు. పలు మోటివేషన్ కథలు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్, వివిధ భాష సామర్థ్యాలను పరిశీలించి, పలు గణిత సమస్యలను పరిష్కరించారు. పరీక్షల సమయంలో సమయాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో గరిష్ట ఉత్తీర్ణత సాధించడం, గుణాత్మక అభ్యాస ప్రమాణాలు పెంపొందించడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో సమయాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలన్నారు. అందరూ ప్రత్యేక తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కావాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాలులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి మండలంలో వార్డు సభ్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 21, తెలంగాణ పత్రిక.**

జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం ఆదేశాల మేరకు అన్నపురెడ్డిపల్లి మండలంలోని వార్డు సభ్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం సోమవారం (23.02.2026) నుండి 27.02.2026 వరకు ఐదు రోజుల పాటు అన్నపురెడ్డిపల్లి రైతువేదికలో జరుగనుంది. మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల వార్డు సభ్యులు ఈ శిక్షణలో పాల్గొననున్నారు. స్థానిక పాలన, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామస్థాయి పరిపాలనలో బాధ్యతలు వంటి అంశాల పై నిపుణులు అవగాహన కల్పించను న్నారు.గ్రామస్థాయిలో పారదర్శక పాలనను బలోపేతం చేయడం,ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు పేర్కొన్నారు. సంబంధిత వార్డు సభ్యులు నిర్ణీత తేదీలలో తప్పనిసరిగా హాజరుకావాలని నిర్వాహకులు సూచించారు.




# ఫార్మా కంపెనీల పై ఏకగ్రీవ తిరుగుబాటు



**భిక్కనూరు ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

భిక్కనూరు మండల కేంద్రానికి సమీపంలోని రసాయన పరిశ్రమలు భవిష్యత్ పరిణామాలు,భావితరాల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ ఎం,ఎస్, ఎన్ ఫ్యూజన్ అరబిందో జెన్ పరిశ్రమలని నిలిపి అనుమతులు రద్దు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జనగామ రాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, "పాలకవర్గ సభ్యులు ఏకదాటిపై కంపెనీలకి వ్యతిరేకంగా తీర్మానం చేయలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అన్ని రసాయన సంబంధిత పరిశ్రమలకు మేము వ్యతిరేకమని స్పష్టం చేస్తున్నాం" అని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ రాజంపేట రాజు పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శి అఖిలకు "వినతిపత్రం" అందజేశారు. గ్రామ సభ లో ప్రజలు తదితరులు ఎంసి, మీటింగ్ లో పాలకవర్గం కంపెనీ వ్యతిరేకతను తెలియజేశారు. "రసాయన పరిశ్రమలు" పర్యావరణానికి, ఆరోగ్యానికి ముప్పుగా మారతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# రేపటితో ముగియనున్న పోటీ పరీక్షల ఉచిత శిక్షణ దరఖాస్తు ల స్వీకరణ

**- పోటీ పరీక్షలకు 5 నెలల ఫౌండేషన్ కోర్సు ద్వారా ఉచితంగా శిక్షణ**
**- ఈ నెల 22 లోగా టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ లో పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కు దరఖాస్తు చేసుకోవాలి**
**- ఎస్సీ బిసి ఎస్టీ అభ్యర్థులు అర్హులు**
**-జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి విజయ లక్ష్మి**



**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 21 ఫిబ్రవరి**

టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ లో గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బి, ఎస్ఐ , కానిస్టేబుల్, ఎస్ ఎస్ సి తదితర పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కు దరఖాస్తు ఈ నెల 22 లోగా చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి విజయ లక్ష్మి , టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ లు తెలిపారు. పోటీ పరీక్షలకు 5 నెలల ఫౌండేషన్ కోర్సు ద్వారా ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి 3 లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్లైన్‌లో tsstudycercle.co.inలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 1 న స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.మెరిట్ ఆధారంగా 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు ఫోన్ నం 9182220112లో సంప్రదించాలని కోరారు.

# ప్రమాదకర మలుపు మూసివేయాలి

**- బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కురిమెళ్ళ శంకర్ డిమాండ్**

**చుంచుపల్లి, ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక):**



బహుజన సమాజ్ పార్టీ కి చెందిన కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కురిమెళ్ళ శంకర్, చుంచుపల్లి మండలంలోని ప్రమాదకర మలుపును వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. చుంచుపల్లి మండలం పరిధిలో, కొత్తగూడెంఖమ్మం రాష్ట్ర రహదారిపై బాబు క్యాంప్ పంచాయతీ రామాలయం వద్ద నుంచి జీవి మాల్ వరకు ఉన్న రహదారి ఎత్తు నుంచి కిందికి ఏటవాలుగా ఉండడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా రాంనగర్ వైపు మలుపు వద్ద వాహనాలు నియంత్రణ కోల్పోయి పాదచారులను ఢీకొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే దాదాపు పది మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటు చేసుకున్నాయని, మరిన్ని ప్రాణ నష్టాలు జరగకముందే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మలుపు వద్ద డివైడర్లు ఏర్పాటు చేసి, వేగ నియంత్రణ బంపర్లు, హెచ్చరిక బోర్డులు, తగిన వెలుగుదీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యం ఇచ్చి తక్షణ చర్యలు చేపట్టాలని రోడ్డు భద్రత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## బోధన్ సబ్ కలెక్టర్ ఆఫీస్ లో బిజెపి కౌన్సిలర్ కోలిపాక రేణుక బాలరాజు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది..



తెలంగాణ పత్రిక భోదన మండలం. ఫిబ్రవరి 21.

జిల్లా బోధన్ పట్టణంలోని మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 11వ వార్డు అభ్యర్థి కోలి ప్యాక రేణుక బాల్రాజ్ బిజెపి పార్టీ నుంచి గెలిచారు కాబట్టి ఈరోజు మధ్యాహ్నం బోధన్ సబ్ కలెక్టర్ ఆఫీస్ లో కోలిపాకరేణుక బాల్రాజ్ ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.. ప్రభుత్వా నిబంధనలకు అనుకూలంగా ఉంటూ ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఎటువంటి నిర్ణయం తీసుకోను ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఆమె ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ టోర్నమెంట్ లో సత్తా చాటిన ఎల్ఎండి విద్యార్థినులు



(తెలంగాణ పత్రిక) కరీంనగర్ ఫిబ్రవరి 21

స్థానిక ఎల్ ఎం డి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న గంధం రేణుక, కళ్యాణీలు ఈనెల 16 నుండి 20 వరకు హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి సీఎం కప్ బేస్ బాల్ పోటీలలో పాల్గొన్నందు కుగాను పిడి బన్సీలాల్‌ను, విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం,స్థానిక సర్పంచ్,ఉప సర్పంచ్ లు అభినందించారు.

## బోధన్ సబ్ కలెక్టర్ ఆఫీసులో బిజెపి అభ్యర్థి రాజుల లక్ష్మీ పూజిత ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది



తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం ఫిబ్రవరి 21..

బోధన్ పట్టణంలోని మొన్న మునిసిపల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థి రాజుల లక్ష్మీ పూజిత ఈరోజు బోధన్ సబ్ కలెక్టర్ ఆఫీస్ లో ప్రమాణస్వీకారం చేయడం జరిగింది తమ వార్డులో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని డ్రైనేజ్ సమస్య నీటి సమస్య విద్యుత్ దీపాలు ఇటువంటివి ఏ సమస్య ఉన్నతంలో తీసుకొస్తే తాను పరిష్కరిస్తానని అన్నారు ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి ఉంటానని ప్రత్యక్షంగా పరోక్షంగా గాని ప్రజలకు ఏ ప్పుడు అందుబాటులో ఉంటానని బిజెపి అభ్యర్థి 29.వ వార్డు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.

## పరీక్షల పై తల్లిదండ్రులకు డీఈవో సూచనలు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21

పట్టణంలోని పురానిపేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్ సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము హాజరైనారు.పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో తల్లిదండ్రులు పిల్లల చదువుపై దృష్టి పెట్టాలని వారికి తగిన సమయం కేటాయించాలని కోరినారు.మొబైల్,టీవీలకు పిల్లలను దూరంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఫిబ్రవరి 23వ తేదీ (సోమవారం) నుండి యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# ఉచిత శిక్షణ దరఖాస్తుల స్వీకరణ

- టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి
- ఫిబ్రవరి 28 లోపు టాస్క్ సెంటర్లో పేరు నమోదు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో టాస్క్ రీజనల్ సెంటర్ ఉచితంగా పలు టెక్నికల్ కోర్సుల్లో శిక్షణ ఇస్తోందని, ఆర్టిసి బస్ డిపో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాస్క్ సెంటర్లో ఈ శిక్షణ కార్యక్రమాలు అందిస్తామన్నారు. జావా వెబ్ డెవలప్‌మెంట్, పైథాన్, సీ, సీ++, హెచ్‌టిఎంఎల్, సీఎస్ఎస్, జావాస్క్రిప్ట్, టాలీ విత్ జీఎస్టీ, మెడికల్ కోడింగ్ & బిల్లింగ్, ఆప్టిట్యూడ్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ వంటి ముఖ్యమైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, టాస్క్ సెంటర్లో శిక్షణ పొందిన వారికి మంచి జీతాలతో ఉద్యోగాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఫిబ్రవరి 28 లోపు టాస్క్ సెంటర్లో పేరు



నమోదు చేసుకోవాలని మరింత సమాచారం కోసం 90595 06807 నంబర్‌లో సంప్రదించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# హనుమాన్ దేవాలయ రెండవ వార్షికోత్సవం

- ఆరు గ్రామాల భజన మండలి సభ్యులకు సన్మానం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయ రెండవ వార్షికోత్సవం ఆదివారం జరుగుతుందని సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య శనివారం తెలిపారు. నూతనంగా ఆంజనేయస్వామి పల్లకిని నిర్మాణం చేసి ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని కూడా ప్రతిష్టిస్తున్నారని అన్నారు ఆదివారం ఉదయం పల్లకి సేవలో స్వామివారి ఊరేగింపు భజనలతో అత్యంత వైభవంగా శోభాయాత్ర జరుపుతామన్నారు అంతే కాకుండా వివిధ గ్రామాలలో భజన మండలి సభ్యులను ఆహ్వానించి సుమారు 100 మంది సభ్యులకు సన్మానం చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో జిల్లా స్థాయిలో అవార్డులందుకున్న సిరిసిల్ల. బండ లింగంపల్లి. దుమాల. రాచర్ల గొల్లపల్లి. గూడెం. అల్మాస్పూర్. బొల్లారం లింగంపల్లి గ్రామాల భజన బృందాల ను సన్మానించడం జరుగుతుందన్నారు గ్రామస్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు హనుమాన్ దేవాలయ



చైర్మన్ లద్దునూరి హనుమాన్లు. ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# ఫలించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు కృషి

- రైతులకు బాసటగా నిలిచిన ఎమ్మెల్యే విజయరమణ రావు
- పత్తి కొనుగోలుకు మరొక వారం రోజుల గడువును పెంచిన ప్రభుత్వం..

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక )

ఈ నెల ఫిబ్రవరి 20వ తేదీ నుండి పత్తి కొనుగోలు ప్రక్రియ ముగింపు అవుతుందని సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) తెలుపగా పెద్దపల్లి ఇతర ప్రాంతాల రైతులకు నష్టం కలగకుండా ఉండేందుకు స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కి గురువారం రోజున ఫోన్ కాల్ చేసి పత్తి కొనుగోలు గురించి మిగిలిన పత్తి నిలువల గురించి క్లుప్తంగా వివరించగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెంటనే స్పందించి సిసిఐ వారికి ప్రభుత్వానికి పత్తి రైతుల సమస్యలను అలాగే కొనుగోలు ప్రక్రియ మరికొన్ని రోజులు సడలింపు అవకాశం కల్పించాలని సూచించగా శనివారం రోజున పత్తి కొనుగోలు ప్రక్రియ మరొక వారం రోజుల పాటు ఈనెల ఫిబ్రవరి 27వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసారన్నారు. పత్తి రైతుల కష్టాలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కొనుగోలు ప్రక్రియను మరికొన్ని రోజులకు పెంచడానికి కృషి చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు కి మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా



వారు వెంటనే మా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే విజయరమణ రావు రైతులకు సూచించారు.

# చండూర్ హై స్కూల్ విద్యార్థులకు 171 సైకిళ్ల పంపిణీ



చండూరు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 21

చండూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న మనబడి మన చేయూత కార్యక్రమానికి భారీ స్పందన వచ్చింది. ఈ పాఠశాల పూర్వ విద్యార్థి మారం గోపాలరెడ్డి కెనరా రెబకో మ్యూచువల్ ఫండ్ జోనల్ సేల్స్ హెడ్ తెలంగాణ గా విధులు నిర్వహిస్తూ తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు 171 సైకిళ్ళు అందించారు. వీటి విలువ సుమారు 13 లక్షల వరకు ఉంటుంది. ఈయన గుండ్రపల్లి వాస్తవ్యులు కావడం విశేషం.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థులకు సైకిళ్ళు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.కోటీశ్వర్ రెడ్డి అధ్యక్షతన పాఠశాల తరఫున దాతలు మారం గోపాల్ రెడ్డి, కెనరా బ్యాంక్ సేల్స్ మేనేజర్ శశిధర్ రాజులకు విద్యార్థుల తరపున ఘనంగా సత్కారం జరిగింది. వారిని పూలమాల, శాలువా, మెమెంటోలతో సత్కరించి, అభినందన పత్రాన్ని అందించారు.దాత గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తాను చిన్నతనంలో ఈ పాఠశాలకు సైకిల్ పై వచ్చి చదువుకున్నానని, ప్రక్క గ్రామాల నుండి బడికి రావడానికి విద్యార్థికి సైకిల్ ఎంతో అవసరమని అందుకే తాను విద్యార్థులకు సైకిల్



అందజేస్తున్నానని చెప్పారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల రుణం తీర్చుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విజ్ఞానవంతులైన బోధన సిబ్బంది ఉంటుందని, చండూర్ హైస్కూల్లో కార్పొరేట్ స్థాయి విజ్ఞానం అందిస్తున్నారని కెనరా బ్యాంకు సేల్స్ మేనేజర్ శశిధర్ రాజు అన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు అతిథుల చేతుల మీదుగా సైకిళ్ల పంపిణీ జరిగింది.ఆంగ్ల ఉపాధ్యాయుడు బి.సైదులు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. తెలుగు ఉపాధ్యాయుడు మద్దోజు సుధీర్ బాబు అభినందన పత్రాన్ని రాసి, చదివి వినిపించారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కళ్లెం వెంకటరెడ్డి పాఠశాల ప్రగతి నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల పూర్వ విద్యార్థులు దోటి వెంకటేశం, డాక్టర్ ఇడుకోజు శ్రీనివాసచారి, అంజిబాబు, పాంపాటి శ్రీను,వేణు, గుండ్రపల్లి గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

**- చీఫ్ సూపరెండెంట్ల పాత్ర అత్యంత కీలకం**

**- జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ,ఫిబ్రవరి 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పదవ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా క్రమబద్ధంగా నిర్వహించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరెండెంట్ల పాత్ర అత్యంత కీలకమని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పదవతరగతి పరీక్షల నిర్వహణ పై చీఫ్ సూపరెండెంట్లు, శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు ఒత్తిడిలేకుండ పరీక్షలు రాయడానికి అనుకూల వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. చీఫ్ సూపరెండెంట్లు నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పాటించాలని సూచించారు. ప్రశ్నపత్రాల భద్రత, సమయపాలన, పర్యవేక్షణ వంటి అంశాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు విద్యార్థులకు మానసికంగా ధైర్యం చెప్పి ప్రోత్సహించాలని జిల్లా పాలనాధికారి విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిపాలన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని , అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు వచ్చే నెల మార్చి 14 వ తేదీ నుండి ఎప్రిల్ 16 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో 65 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష ప్రారంభానికి ముందుగానే విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాలని హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేయడంతో పాటు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.




పరీక్షల సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, పరిశుభ్రమైన వాతావరణం తప్పనిసరిగా ఉండేలా చూడాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను పరీక్షా కేంద్రాల్లో నియమించి, ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలు, ఆన్సర్ షీట్లను తగిన భద్రత మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లు అనుమతించరాదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతనే కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశం కావడంతో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, ముఖ్యంగా చీఫ్ సూపరింటెండెంట్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండజాగ్రత్త వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, అసిస్టెంట్ కమిషనర్ బలరాం, డీసీఈబీ సెక్రటరీ ఎన్.లింగం, సంబంధిత శాఖల అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం పై దృష్టి పెట్టిన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వ






**- హామీ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేసిన ఉద్యమకారులు**

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక )

స్థానిక వివరాలకు వెలితే పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ రాక తొలి, మలిదశ ఉద్యమం లో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు అందరికీ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన న్యాయం చేయబోతున్నరని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 250 గజాల ఇంటి స్థలాన్ని అందరికీ వర్తింపచేయాలని కేవలం ఎఫ్ఐఆర్ ఉన్న వాళ్ళకి కాకుండా ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపి నష్టపోయిన ఉద్యమకారులను కూడా గుర్తించి అందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ రాష్ట్రం వస్తేనే మన నీళ్లు , నిధులు, నియామకాలు మనకు వస్తాయని తమ జీవితాలను త్యాగం చేసి ఉద్యమంలో 13 ఏళ్లు అన్ని పక్కన పెట్టి కేవలం తెలంగాణ రాష్ట్రం కోసమే పని చేశామని అన్ని రకాలుగా నష్టపోయి జీవితాలే భారంగా ఉద్యమకారులు అందరు బతుకుతున్నారని వారి బ్రతుకులు చూసిన ఎసిసి అగ్ర నాయకురాలు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ మేనిఫెస్టోలో ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి భూమి , పెన్షన్ ఇస్తామని చెప్పడం హర్షణీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, టాప్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ నాయకత్వంలో ఈ ప్రాంత ఉద్యమకారులు అందరికీ న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నిన్న మీడియాతో మాట్లాడుతూ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఒక కమిటీ ఏర్పాటు చేయబోతునటు ఉద్యమకారులకు తీపి కబురు చెప్పారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ,సీఎం రేవంత్ రెడ్డి మీదనే ఉద్యమకారులు అందరూ ఆశలు పెట్టుకున్నారని వెంటనే ప్రభుత్వం ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దుబాటి చంద్రకళ పొత్తు జ్యోతి రెడ్డి లలిత ఠాకూర్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్ మాడ నారాయణ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ స్టేట్ జర్నలిస్టు ఫోరం సురేష్ గౌడ్ అధ్యక్షులు ఆర్.ఎం.పి పి.ఎం.పి పెద్దపెల్లి జిల్లా విభాగం అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి కందుల అశోక్ పటేల్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లలిత ఠాగూర్ జిల్లా ఉపాధ్యక్షులు జునుగురి సుధాకర్ మంద మంద భాస్కర్ కాల్వల తిరుపతి, జిల్లా కార్యదర్శి చంటి నరసక్క జిల్లా కోశాధికారి ఆలేటి ఎల్లమ్మ గట్ల రవీందర్ రెడ్డిఉద్యమకారుడు మొలుగూరినరసయ్య రూపా ఠాగూర్ గడ్డం లక్ష్మి పెంచల మల్లయ్య గుజ్జుల పద్మ జ్యోతి ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యా నిర్మాణ పనుల పై కలెక్టర్ సమీక్ష






సంగారెడ్డిఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

జిల్లా లోని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్‌లలో చేపడుతున్న మౌలిక సదుపాయాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో మండల విద్యా అధికారులు, సమగ్ర శిక్ష విభాగంతో సమీక్షా సమావేశం జరిగింది. పీఎం శ్రీ పథకం, భవిత సెంటర్లు, KGBV సివిల్ వర్క్సతో పాటు పలు విద్యా నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. భవిత సెంటర్ల నిర్మాణంలో జహీరాబాద్, మోగుడంపల్లి, కల్హేర్, కొండాపూర్, మనోహర్, మునిపల్లి, పుల్కల్, సిర్గాపూర్, కంగ్టి మండలాల్లో పనుల పురోగతిపై వివరాలు అడిగి, నిర్మాణ వేగం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే KGBV భవనాల నిర్మాణాల్లో న్యాల్కల్, నాగలిగిద్ద, పుల్కల్, మనూర్, సిర్గాపూర్, వట్పల్లి ప్రాంతాల్లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పీఎం శ్రీ పథకం కింద సైన్స్ ల్యాబ్‌లు, ఇతర భవన నిర్మాణాల పురోగతిని విద్యా శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టాయిలెట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, NRGES కింద మంజూరైన టాయిలెట్లను మార్చి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎం శ్రీ బడ్జెట్, UDISE డేటా, ప్రీ-ప్రైమరీ పాఠశాలల అంశాలు కూడా సమావేశంలో పరిశీలించబడ్డాయి. సంబంధిత విభాగాలకు డేటా ఖచ్చితత్వం, పనితీరు పై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారులు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ సెంటర్లను యువత వినియోగించుకోవాలి

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి.**



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21

స్పోర్ట్స్ సెంటర్లను యువత వినియోగించుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని భాగ్యరాజ్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ది స్పోర్ట్స్ ఎరీనా క్రికెట్ బాక్స్ ను మాజీ మంత్రి జీవన్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణీ శ్రీనివాస్ లు ప్రారంభించగా, గ్రాండ్ షటిల్ బాక్స్ ను మాజీ జెడ్పి చైర్మన్ దావ వసంత సురేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక శారీరక ఆరోగ్యం పెంపొందు తుందని, యువత తమకు అందుబాటులో ఉన్న స్పోర్ట్స్ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ పెద్దూరు మహేష్, స్పోర్ట్స్ సెంటర్ నిర్వాహకులు దొండపాటి జనార్ధన్ రెడ్డి, సరళ తో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, అనుమల్ల రమేష్,మాజీ కౌన్సిలర్ గాజుల నగేష్, బండి సత్యం, అత్తినేని రాజేంద్రప్రసాద్ ,వేముల సురేందర్, బ్రాహ్మణపల్లి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే నడిరోడ్డు పై వ్యక్తి దారుణ హత్య

**- పాత కక్ష్యలే కారణమా?**



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక )

పట్టపగలు. నడిరోడ్డుపై. అందరూ చూస్తుండగానే. ఏమాత్రం భయం లేకుండా. కత్తులతో పొడిచి ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేసిన సంఘటన శనివారం రామగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని సెంటనరి కాలనీ లో వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.పెద్దపల్లి జిల్లా సెంటినరీ కాలనీలోని కమ్యూనిటీహాల్‌లో జరుగుతున్న పెళ్ళికి నారాయణపూర్‌కు చెందిన కొమురయ్య, తమ్ముడు హాజరవగా పాత కక్షలతో వారి సమీప బంధువు ఆయనపై కత్తితో హత్యాయత్నానికి పాల్పడ్డాడు. మధ్యలోకి వెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేసిన అన్న కొమురయ్యకు కత్తిపోటు పడటంతో మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకోని వివరాలు ఆరా తీస్తున్నారు.

# ఈర్ల సమ్మయ్యకు సేవా పురస్కారం

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య 2026 సంవత్సరానికి గాను ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నెల 22న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లాలో ఈ అవార్డు ప్రదానోత్స వం జరుగుతుందని అవార్డు నిర్వహణ కమిటీ చైర్మన్ పాలకొలను పీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ‘శ్రీవాజ్పేయి, అద్వానీ సేవా ట్రస్ట్‘ ఆధ్వర్యంలో ఈ అవార్డులను అందచేస్తున్నామని, ఈర్ల సమ్మయ్య విద్యా, సామాజిక, సాహిత్య రంగాల్లో విశేషంగా సేవ చేస్తున్నందుకు గాను ఈ సేవా అవార్డుకు ఎంపిక చేసినట్లు పీరారెడ్డి తెలిపారు. ఈర్ల సమ్మయ్య తాను పనిచేస్తున్న పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని, అనేక వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ పిల్లల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతు న్నారన్నారు. ‘మధురిమలు‘ అనే నూతన తెలుగు లఘు కవితా ప్రక్రియను ప్రారంభించి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని రచయితలు, కవుల చేత రచనలు చేయిస్తూ, సామాజిక మార్పుకు విశేషంగా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. నిరుపేదలు, నిరాశ్రయులను ఆదుకొంటూ పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. చాలాకాలంగా ఈర్ల సమ్మయ్య చేస్తున్న పలు వినూత్న కార్యక్రమాలను ఫేస్బుక్, వాట్సాప్ ఇతర మాధ్యమాల ద్వారా పరిశీలించి, ఆయనను ఈ సేవా అవార్డుకు ఎంపిక చేసినట్లు పీరారెడ్డి తెలిపారు. తనను సేవా అవార్డుకు ఎంపిక చేసిన పీరారెడ్డికి పీర్ల సమ్మయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న



ఏటూరునాగారం, తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామంలో ఇషా కేర్ హాస్పిటల్ వారి సహకారంతో గాంధీనగర్ గ్రామపంచాయతీ ఆవరణములో ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు, గాంధీ నగర్ గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న క్యాంపును ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ నిర్మల వెంకన్న మాట్లాడుతూ మారుమూల గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచిత వైద్యం అందించడానికి ముందుకు వచ్చిన ఇషా కేర్ హాస్పిటల్ యాజమాన్యానికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు, సుమారు 160 మంది రోగులను వైద్యులు పరీక్షలు చేసి మందులు అందించారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వల్లపు మహేష్, వార్డు సభ్యులు తేజవత్ హుని లకావత్ ఈర్య, కూరాకుల సురేష్, మాలోత్ శంకర్ కార్యదర్శి భారతి ఇషా కేర్ డాక్టర్, ప్రేమ్ సింగ్ వేణు సిబ్బంది పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న పోటీ పరీక్షల ఉచిత శిక్షణ దరఖాస్తుల స్వీకర కర్ణ

- ఈ నెల 22 లోగా టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ లో పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కు దరఖాస్తు చేసుకోవాలి

-ఎస్సీ బిసి ఎస్టీ అభ్యర్థులు అర్హులు జిల్లా ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ అధికారి అఖిలేష్ రెడ్డి



సంగారెడ్డి ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బి, ఎస్ఐ , కానిస్టేబుల్, ఎస్ ఎస్ సి తదితర పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కు దరఖాస్తు ఈ నెల 22 లోగా చేసుకోవాలని జిల్లా ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ అధికారి అఖిలేష్ రెడ్డి , టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ లు తెలిపారు. పోటీ పరీక్షలకు 5 నెలల ఫౌండేషన్ కోర్సు ద్వారా ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి 3 లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్లైన్‌లో tsstudycircle.co.in లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 1 న స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.మెరిట్ ఆధారంగా 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు ఫోన్ నం 91822 20112 లో సంప్రదించాలని కోరారు.

## ఎస్ జీ ఎఫ్ ఆధ్వర్యంలో పుస్తకాల వితరణ



కొత్తగూడెం, ఆర్ సి ఫిబ్రవరి 21;( తెలంగాణ పత్రిక)

ఇండియన్ స్కాట్ అండ్ గైడ్ ఫెలోషిప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఉమెన్స్ గిల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు శనివారం కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తకాలను అందజేశారు. వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగ పడే , ఇతర విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను అందజేయడం జరిగింది. ఇండియన్ స్కాట్ అండ్ గైడ్ ఫెలోషిప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, సభ్యుడు చిరపంగి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయంలో లైబ్రేరియన్ జి.మణి మృదులకు అందజేశారు ఈ సందర్భం గా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, గ్రంథపాలకురాలు కృతజ్ఞతలు తెలిపారు.

## భిక్కనూరు మండలంలో “జెన్ పరిశ్రమ“పనుల పై సందేహాల మేఘం

- పరిశ్రమకు పూర్తి అనుమతులు రాకముందే విద్యుత్ సప్లై
- పరిశ్రమకు కావలసిన అన్ని శాఖల అనుమతులు ఉన్నాయా?
- పరిశ్రమకు అనుమతులు రాకముందు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ జారీ?
- ప్రజలకు సమాచారం లేకుండా అధికారులు ఒంటెద్దుపోకట



భిక్కనూరు ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు మండలం పరిధిలో “జెన్ పరిశ్రమకు“ సంబంధించిన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.అయితే అవసరమైన అనుమతులు లేకుండానే నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానిక ప్రజల్లో ఆందోళనకు దారి తీస్తున్నాయి.అధికారుల నుంచి స్పష్టత లేకపోవడంతో మండల ప్రజలు అయోమయంలో ఉన్నారు. మండల పరిధిలో అసలు ఎన్ని పరిశ్రమలకు అధికారిక అనుమతులు మంజూరయ్యాయన్న విషయంపై స్పష్టత లేదు. పరిశ్రమల స్థాపనకు సంబంధించి పర్యావరణ, భూవినియోగ, గ్రామపంచాయతీ మరియు పరిశ్రమలశాఖ అనుమతులు అవసరం.అయితే “జెన్ పరిశ్రమ“పనులు ఈ అనుమతులు పూర్తిగా పొందక ముందే ప్రారంభమయ్యాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. స్థానికుల మాటల్లో, “పూర్తి వివరాలు గ్రామ సభలో వెల్లడించలేదు.అనుమతుల పత్రాలు ప్రజలకు అందుబాటులో ఉంచలేదు” అని ఆరోపిస్తున్నారు.

### అసైన్మెంట్ భూముల పై వివాదం

ముఖ్యంగా ఎం,ఎస్,ఎన్ పరిశ్రమకు సంబంధించిన భూవ్యవహారాలపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసైన్మెంట్ ల్యాండ్‌గా పేదలకు కేటాయించిన భూములు పరిశ్రమ పరిధిలోకి వెళ్లాయా? అన్న ప్రశ్నకు స్పష్టత లేకపోవడం వివాదానికి కారణమైంది. అసైన్మెంట్ భూములు చట్టపరంగా ఇతర ప్రయోజనాల కు బదిలీ చేయడం నిషేధం.అయినప్పటికీ, ఆ భూములు పరిశ్రమలో భాగమయ్యాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.దీనిపై రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

### ప్రజల్లో ఆందోళన

పరిశ్రమల వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కొందరు ఆశాభావం వ్యక్తం చేస్తున్నా,పర్యావరణ ప్రభావం, భూసేకరణ విధానం, అనుమతుల పారదర్శకతపై ప్రజల్లో అనుమానాలు నెలకొన్నాయి.?గ్రామ పెద్దలు మాట్లాడుతూ,“ప్రభుత్వం, అధికారులు ప్రజలతో ఓపెన్ మీటింగ్ నిర్వహించి పూర్తి వివరాలు వెల్లడించాలి. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతాం” అని హెచ్చరించారు.

### అధికారుల స్పందన?

ఈ అంశాల పై సంబంధిత శాఖల అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించ గా, పూర్తి సమాచారం త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. మండల ప్రజలు మాత్రం స్పష్టమైన వివరణ వచ్చే వరకు ప్రశ్నలు కొనసాగుతాయని అంటున్నారు.

## అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో భూ భారతి-భూ రిసర్వే సభ

- రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



తెలంగాణ పత్రిక, జహీరాబాద్ (ప్రతినిధి), ఫిబ్రవరి 21,

తెలంగాణ ప్రభుత్వం ఎంతో శ్రద్ధతో భూ భారతి పోర్టల్ ని తీసుకొచ్చి, భూ భారతి-భూ రిసర్వేను పురస్కరించుకొని శనివారం 2గంటలకు రైకోడ్ మండలం లోని ముస్తఫాపూర్ గ్రామంలో భూ రిసర్వే గ్రామ సభ ను జిల్లా అడిషనల్ కలెక్టర్, రాయికోడ్ మండల రెవెనూ అధికారులు, అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ సర్వేయర్, జహీరాబాద్ ఆర్డిఓ గారు మరియు భూ రికార్డుల అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ధరణి అనే పోర్టల్ ని తీసుకొచ్చి ఎన్నో భూముల రికార్డులను తారుమారు చేసి ప్రభుత్వ భూములను అమ్ముకొన్నారని ఎన్నో ఆరోపణలు వచ్చాయి. ఎంతో మంది రైతులు కూడా తమ యొక్క భూములు కోల్పోయాము అని దరఖాస్తులు కూడా చేసు కోవడం జరిగింది. ఇప్పటి వరకు సమస్యల్లో ఉన్న రైతుల భూముల పరిష్కారం చూపలేక పోయారు. కనుక కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో రైతులకు న్యాయం చేయాలని రైతుల భూములను కాపాడాలని రాష్ట్రం మొత్తం పైలట్ ప్రాజెక్ట్ తరహాలో చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసు కొన్నాయి. గత ప్రభుత్వాలు చేసిన తప్పులను సరిచేయడానికి అన్ని భూ వివాదలను పూర్తి స్థాయిలో రైతులకు న్యాయం చెయాలని ఆలోచనతో (భూ భారతి-భూ రిసర్వే)ని,తీసుకొచ్చి రాష్ట్రం మొత్తంలో డ్రోన్ సర్వేలను నిర్వహించి, ప్రతి భూమిని పూర్తి స్థాయిలో రైతులకు న్యాయం చేయాలని అధికారులకు అవగాహన కల్పిస్తూ, దీని పైన స్వయంగా ప్రతి మండలంలో గ్రామాలలో భూ భారతి-భూ రిసర్వేలు నిర్వహించి రైతుల యొక్క సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని తెలిపారు.

## పోతంగల్ మండల సర్పంచ్‌ల, ఫోరం అధ్యక్షులు సాజీ పటేల్, ఉపాధ్యక్షులుగా వివేక్



పోతంగల్ తెలంగాణ పత్రిక పిబ్రవరి 21.

పోతంగల్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా సుంకిని గ్రామ సర్పంచ్ సాజీ పటేల్, ఉపాధ్యక్షులుగా జల్లాపల్లి ఆబాధి సర్పంచ్ వివేక్ ను, కార్యదర్శిగా ఫెరోజ్, క్యాషియర్ గా కారేగం సర్పంచ్ నరహరి సునీల్ ను, సలహాదారులుగా కనకమెడల శ్రీనివాసరావు రాజు జగన్ రవి రెడ్డి సంజీవ్ కుమార్ లను వివిధ గ్రామాల సర్పంచులు ఏకిగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షులు సాజీ పటేల్ మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి నిజామాబాద్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ లందరూ కలిసి ఫోరమ్ అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. బాన్సువాడ ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డికి మాజీ డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డికి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా నియమించడం పట్ల వారికి ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు. గ్రామ సర్పంచులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సర్పంచుల సమస్యలను పరిష్కరించుటకు నా వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. సర్పంచ్ లు అందరు కలిసి మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులుగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పోతంగల్ మండలంలోని గ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధులను తీసుకువచ్చే విధంగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారులతో మాట్లాడి గ్రామాలను అభివృద్ధి చేసునుటకు నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. అనంతరం మండల ఫోరం నూతన కమిటీని మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు కోడిచర్ల సర్పంచ్ ఈర్వంత్ (బాబు), హంగార్గ సర్పంచ్ నీరడి ఉదయ్ భాస్కర్ మాజీ ఎంపీపీ పవన్ హంగార్గ ఫారం మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్ మాజీ ఏఎంసీ చైర్మన్ నీరడి గంగాధర్ వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జయ స్కూల్ లో కవలల దినోత్సవ వేడుకలు



- స్కూల్ యాజమాన్యం కవలలకు ప్రత్యేక శుభాకాంక్షలు
- స్కూల్ ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు

కోదాడ : ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక)

అంతర్జాతీయ కవలల దినోత్సవ సందర్భంగా కోదాడ జయ స్కూల్ యజమాన్యం ముందస్తుగా శనివారం పాఠశాల ఆవరణలో కవల జంటల చే కేక్ కట్ చేయించి కవలల కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు మాట్లాడుతూ. ఒకే పోలికల తో జన్మించిన కవల పిల్లలను గుర్తుపట్టడం ఎంతో కష్టంగా ఉంటుందని. సాధారణంగా కొద్ది వ్యవధిలో కాన్పులలో జన్మించిన పిల్లలు ఒకే రూపాన్ని పోలి ఉంటారు వీరిలో పోలికలు నూటికి 99 శాతం ఒకే రకం ఉంటాయి. కవలలను ఒకరిపై ఒకరికి ప్రేమ ఆప్యాయత అనుబంధం ఎక్కువగా ఉంటుందని. కవలల బంధాన్ని వారి ప్రత్యేకతను గౌరవించటానికి ఈ వేడుకలు జరుపుకుంటామని గుర్తు చేశారు. తమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఆరు జతల కవల పిల్లలు ఉన్నారని తెలుపుతూ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవలల తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షులు చలిగంటి రామారావు, చలిగంటి లక్ష్మణ్ రావు, అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తలుపులు తెరుచుకోని పంచాయతీ కార్యాలయం

- సమస్యదారులకు తీరని ఇబ్బందులు
- కార్యాలయానికి తాళాలు  అధికారులు గైర్హాజరు
- ప్రజల గోడు వినేవారు ఎవరూ లేరని ఆవేదన

**అశ్వరావుపేట ఆర్సి, ఫిబ్రవరి 21, తెలంగాణ పత్రిక:**

తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ అభివృద్ధికి ముఖ్య కేంద్రాలుగా భావించిన గ్రామ పంచాయతీ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సమయంలో తలుపులు మూసి ఉండటం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో అధిక శాతం కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందగా, ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా పంచాయతీ కార్యాలయ భవనాలు నిర్మించబడినప్పటికీ, వాటి వినియోగం ప్రశ్నార్థకంగా మారింది. అశ్వరావుపేట పరిధిలోని మద్దికొండ గ్రామపంచాయతీ కార్యాలయం ఎక్కువ రోజులు తాళాలు వేసి మూసి ఉండటం స్థానిక ప్రజల్లో అసంతృప్తి రేకెత్తిస్తోంది. గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు మాత్రమే కాకుండా, ప్రభుత్వ ప్రతినిధిగా ఉండాల్సిన పంచాయతీ కార్యదర్శి కూడా కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి సంబంధించిన పింఛన్లు, ధృవపత్రాలు, పన్నులు, పారిశుధ్య సమస్యలు, డ్రైనేజ్, తాగునీటి సమస్యలు వంటి అనేక అంశాలపై ప్రజలు కార్యాలయానికి వెళ్లినా తలుపులు మూసి ఉండటంతో తిరిగి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో సమస్యదారులు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. "పంచాయతీ సిబ్బంది నిజంగా ఉన్నారా లేదా అన్న సందేహం కూడా కలుగుతోంది" అని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు. ప్రజల అవసరాలకు సేవ




చేయాల్సిన కార్యాలయం నిర్లక్ష్యానికి గురవడం పట్ల గ్రామంలో విస్తృత చర్చ జరుగుతోంది. ఇలాగే పరిస్థితి కొనసాగితే సంబంధిత ఉన్నతాధికారులకు సమిష్టిగా ఫిర్యాదు చేస్తామని గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకుని సిబ్బంది హాజరు నిర్ధారించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ అభివృద్ధికి కేంద్రబిందువైన పంచాయతీ కార్యాలయం తలుపులు మూసి ఉండటం ప్రజాసేవల పై ప్రశ్నలు లేవనెత్తుతోంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపుతారా అన్నది ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# అల్మాస్ పూర్ వద్ద ఉన్న కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ

- అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలి
- గత ప్రశ్నాపత్రాలు సాధన చేయాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, తెలంగాణ పత్రిక**

పదో తరగతి విద్యార్థులు అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ వద్ద ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. కిచెన్, వంటగది, స్టోర్‌రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తరగతి గదుల్లో బోధన కొనసాగుతుండగా, పరిశీలించారు. పదో తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. అన్ని సబ్జెక్టుల సిలబస్ పూర్తి అయిందా అని ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు. సైన్స్ కు సంబంధించి ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో నాడీకణ నిర్మాణ నమూనాను బోర్డుపై గీసి దాని భాగాలు వివరించాలని సూచించారు. పలువురు విద్యార్థులు గీయగా, వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని తెలిపారు. విద్యార్థులు ఒక ప్రణాళిక రూపొందించుకొని ప్రతి సబ్జెక్టుకు సంబంధించి గత ప్రశ్నాపత్రాలు సాధన చేయాలని సూచించారు. ఆ సమాధానాలను మరోసారి సమీక్ష చేసుకోవాలని పేర్కొన్నారు. పదో తరగతి మార్కులే ఉన్నత విద్యాభ్యాసంలో కీలకంగా మారుతాయని వివరించారు. ఇప్పటి అంశాలే





రానున్న తరగతుల్లో మరింత విస్తృతంగా ఉంటాయని తెలిపారు. మంచిగా చదివి వివిధ ఉన్నత ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. కెరీర్ లో స్థిరపడిన తరువాతే మిగితా విషయాలు ఆలోచించాలని సూచించారు.

**నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**

విద్యాలయం పైన అదనపు తరగతి గదుల నిర్మాణాలపై టీజీఈడబ్ల్యూఐడీసీ ఏఈల నుంచి ఆరాతీశారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.

# కాల పరిమితి ముగిసిన శీతల పానీయాల అక్రమ విక్రయాలు


- పల్లె ప్రజల ఆరోగ్యంతో ఆటలు
- ఎండాకాలాన్ని ఆసరాగా చేసుకుని గడువు ముగిసిన పానీయాల అమ్మకాలు
- లైసెన్సులు లేని కంపెనీల ఉత్పత్తులు గ్రామాల్లో విస్తరణ
- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

**అశ్వరావుపేట ఆర్సి, ఫిబ్రవరి 21, తెలంగాణ పత్రిక:**

ఎండాకాలం ప్రారంభమవుతుండటంతో గ్రామీణ ప్రాంతాల్లో శీతల పానీయాల వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. దాహం తీర్చుకోవడానికి ప్రజలు అధికంగా శీతల పానీయాలను కొనుగోలు చేస్తుండగా, ఇదే అవకాశంగా తీసుకుని కొంతమంది వ్యాపారులు గడువు తేదీ ముగిసిన శీతల పానీయాలను అక్రమంగా విక్రయిస్తున్న ఘటనలు పల్లెల్లో వెలుగులోకి వస్తున్నాయి. గ్రామీణ ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం వల్ల తయారీ తేదీ, గడువు తేదీలను పరిశీలించకుండా పానీయాలను కొనుగోలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలకు గురవుతున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడువు ముగిసిన లేదా పాడైపోయిన పానీయాలను సేవించడం వల్ల కడుపు నొప్పి, వాంతులు, జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఇక కొన్ని లైసెన్సులు లేని కంపెనీలు తక్కువ ధరలకు ఉత్పత్తులను గ్రామాలకు సరఫరా చేస్తూ అక్రమంగా అమ్మకాలు సాగిస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణాల్లో అమ్మకానికి అనర్హమైన స్టాక్‌ను పల్లెల్లో విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని స్థానికులు విమర్శిస్తు న్నారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులు, సంబంధిత తనిఖీ బృందాలు గ్రామీణ ప్రాంతాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించకపోవడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక తనిఖీ డ్రైవ్‌లు చేపట్టి దుకాణాలను పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు గడువు ముగిసిన ఆహార, పానీయ ఉత్పత్తుల పై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా అమ్మకాలు నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

**ప్రజలకు సూచనలు:**

పానీయం కొనుగోలు చేసే ముందు తయారీ తేదీ, గడువు తేదీ తప్పనిసరిగా పరిశీలించాలి, బాటిల్ సీల్ సరిగా ఉందో లేదో చూడాలి, అనుమానాస్పద ఉత్పత్తులు కనిపిస్తే వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వాలి. పల్లె ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న గడువు ముగిసిన శీతల పానీయాల అక్రమ విక్రయాల పై అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకుంటారా అన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు మరియు కఠిన తనిఖీలు అవసరమని ప్రజలు కోరుతున్నారు.



# చౌదరి గుడ క్రికెట్ లీగ్ ను ప్రారంభించిన మల్చలం లక్ష్మీ లింగం.

**రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక.**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ గ్రామంలో (సిసిఎల్) చౌదరిగుడ క్రికెట్ లీగ్‌ను శనివారం నాడు గ్రామ సర్పంచి మల్చలం లక్ష్మీ లింగం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల జట్టు కట్టేతత్వం నాయకత్వ లక్షణాలు ఓటమిని స్వీకరించే ధైర్యం అలవాడతాయని తెలిపారు. ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. క్రీడల్లో రాణించినవారు భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో చౌదరిగుడ ఉపసర్పంచ్ సంతపురి ప్రేమ్ రాజ్. వార్డు సభ్యులు తాళ్ల జయమ్మ, మామిళ్ళ మల్లేష్, బక్క సుధాకర్, మునగాల జంగారావు, బక్క రాజు, మోహన్ రావు, కుమ్మరి పెంటయ్య, నాయకులు మునగాల ప్రభాకర్, తాళ్ల ఆంజనేయులు,మన్నె ప్రవీణ్ తాళ్ల ప్రసాద్ గౌడ్, పొగాకు మల్లేష్, మంచే కుమార్ యాదవ్, క్రికెట్ ఆటగాళ్లు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబు.



**కోదాడ : ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక)**

కోదాడ పట్టణ పరిధిలోని కేఎల్ఆర్‌లో గల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, మరియు వార్డు కౌన్సిలర్స్ మామిడి రామారావు, చీమ నరేష్ లను శాలువా బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ. వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారాలతో పూర్తి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, దేవాలయ కమిటీ అధ్యక్షులు నాగు బండి శ్రీనివాసరావు, గౌరవ సలహాదారులు శ్రీను బాబు, నెమ్మాది దేవమని టి పి ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధనమూర్తి లైటింగ్ ప్రసాద్ కేఎల్ఆర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన ఎన్నికైన చైర్మన్ కట్కం రవీందర్ మరియు పాలక మండలికి సన్మానం.




**రాయికల్ ఫిబ్రవరి 21(తెలంగాణ ప్రతిక):**

రాయికల్ పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ , వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి మరియు పాలకవర్గం ఎన్నికైన సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్ మాట్లాడుతూ రాయికల్ పట్టణ అభివృద్ధి కొరకు నూతన కార్యవర్గం అహర్నిశలు కృషి చేస్తూ మంచి కార్యక్రమాలకు శ్రీ ఆంజనేయ స్వామి ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తోపారపు ప్రశాంతి సురేష్, భూక్య రాకేష్ నాయక్, కూనరపు మానస భూమేష్, వేముల మౌనిక రాము, ఎలిగేటి లతిక అనిల్, పల్లికొండ గంగాధర్ ,బత్తిని మహేశ్వరి నాగరాజు, మచ్చ గంగా లక్ష్మి శేఖర్, పుర్రె శ్రీధర్, కల్లెడ చిన్నధర్మపురి మరియు ఆలయ కమిటీ సభ్యులు నోముల జ్యోతి రాజేందర్, రాయిళ్ల ప్రభాకర్ ,కల్లెడ రాజు, సందెల గణేష్ నాయకులు బత్తిని చిన్న భూమయ్య, బాపురపు నర్సయ్య ,కడకుంట్ల నరేష్, బొమ్మకంటి నవీన్ ,కాటిపెల్లి రామ్ రెడ్డి, దువ్వక రాజరెడ్డి ,బాపూరపు రాజీవ్ ,బొద్దుల శివకుమార్, వాసం ప్రసాద్, ఆడెపు రాంప్రసాద్ ఆలయ అర్చకులు సతీష్ శర్మ మరియు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో మహిళా అదృశ్యం

**ఫిబ్రవరి 21(తెలంగాణ ప్రతిక):**



జహీరాబాద్ పట్టణములోని కాంత రెడ్డి కాలనీలో మోహ్మద్ ముస్తఫా వారి కుటుంబంతో గత కొన్ని సంవత్సరాలు గా నివసిస్తున్నారు. వారి భార్య అయిన ఆసియాళి19రి శుక్రవారం సుమారు రాత్రి 10గంటల సమయంలో తన భర్త పిర్యాదు మేరకు తన భార్య కనిపిం చడం లేదని, చుట్టూ ప్రక్కల తెలిసిన బంధువులకు, తెలిసిన వారికీ ఫోన్ చేసి అడగగా తన ఆచూకీ తెలియక పోవడం వలన వెంటనే వారి భర్త అయిన మోహ్మద్ ముస్తఫా ఈ విషయాన్ని సంబందించిన టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వడం జరిగింది. కుటుంబ సభ్యుల ఇచ్చిన పిర్యాదు మేరకు టౌన్ ఎస్ఐ వినయ్ కుమార్ గారు ఈ ఘటన పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టం అని తెలియచేసారు.

# ఘనంగా మాతృభాష దినోత్సవం

**ముధోల్: 21ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)**



మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు మాట్లాడుతూ.. అమ్మ నుండి నేర్చుకోబడిన భాష మాతృభాషని మాతృభాషను గౌరవించాలని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో మాతృభాషలో కనుమరుగయ్యే స్థితిలో ఉన్నాయన్నారు. దేశంలోనే తెలుగు మాతృభాష ఎంతో విలువైన పేర్కొన్నారు. మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, కవిత పోటీలను నిర్వహించగ గెలుపొందిన విద్యార్థులకు బహుతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఇంచార్జ్ స్వప్న శర్మ, తోపాటు ఆచార్యులు పాల్గొన్నారు.

## ముున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ను సన్మానించిన బీజేపీ నాయకులు



ముధోల్:21ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

బైంసా పట్టణంలోని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తు, వైస్ చైర్మన్ ఇద్రిజ్, కౌన్సిలర్లను మండల కేంద్రమైన ముధోల్ బిజెపి నాయకులు శనివారం ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గత పాలకుల హయాంలో ఏలాంటి అభివృద్ధి బైంసా పట్టణంలో జరగలేదని అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అభివృద్ధికి యువత పెద్దపీట వేయాలని కోరారు.సన్మానించిన వారిలో బిజెపి నాయకులు ధర్మపురి సుదర్శన్, తాటివార్ రమేష్, మేత్రి సాయినాథ్, బత్తినోళ్ల సాయి, సంగొల్ల పోతన్న, రాంకీ, కోరి సాయి, జెబాజీ చిన్ను తోపాటు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్ ల మొదటి విడత శిక్షణ పూర్తి

రాయికల్ ఫిబ్రవరి 21(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో మొదటి బ్యాచ్ పద్నాలుగు గ్రామ పంచాయితిలకు అల్లీపూర్ గ్రామంలోని రైతూ వేదికలో గత ఐదు రోజులుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది. ఈ శిక్షణ శిబిరానికి అథితిగా వచ్చిన ఎపిఓ సుష్మా మాట్లాడుతూ.. శిక్షణలో నేర్చుకున్న విషయాలను వార్డు సభ్యులు తమ పరిధిలోని గ్రామ అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రైనర్ ఎలిగేటి నరేష్ మాట్లాడుతూ.. గ్రామ పాలనలో వార్డు సభ్యులు అత్యంత కీలకమని, వారు తమ విధులు మరియు బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. గత ఐదు రోజులుగా వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీ నిధుల వినియోగం, గ్రామ అభివృద్ధి ప్రణాళిక ( జిపిడిపి) తయారీ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, వార్డు సభల నిర్వహణ మరియు పారిశుధ్యం వంటి అంశాలపై సమగ్ర శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.వార్డు మెంబర్ అత్తినేనీ వనిత మాట్లాడుతూ గ్రామ సమస్యల పైన మాకున్న అనుభవానికి ఈ శిక్షణ తోడు కావడం వలన మా వార్డు సమస్యల పరిష్కారం చేసుకోగలం అనే నమ్మకం కలిగింది. అధికారులతో, ప్రజా ప్రతినిధులు తో సమన్వయం చేసుకుంటూ గ్రామ అభివృద్ధి లో భాగస్వామ్య చేసుకొని గ్రామ అభివృద్ధి కి తోడ్పటు అందిస్తామని తెలిపారు .

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక ):



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




చండూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 21

యం.పి. యు.పి.ఎస్. కొండాపురం లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు పర్యవేక్షించగా ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి వి. సుధాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్ ఉప సర్పంచ్ గడ్డం యాదయ్య పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వివిధ అధికార హోదాలలో అలరించారు హెడ్మాస్టర్ గా అలేఖ్య, ఎం ఈ ఓ గా ఎవరు పల్లవి ఎండిఓ గా విక్రమ్ ఆర్డిఓ గా శివతేజ్ డి ఈ ఓ గా నిదీష జిల్లా కలెక్టర్గా మను శ్రీ మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే గా భార్గవి మరియు వివిధ సబ్జెక్టులలో ఉపాధ్యాయులు గా రాణించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ భద్రయ్య వి. భగవంతు రెడ్డి, జే. పావని, డి అరుణ, ఎమ్. సునీత మరియు ఎ.ఎ.పిసి.చైర్మన్ యాదమ్మ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని కన్నుల విందుగా తిలకించారు.

## పటాన్చెరులో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు





- సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు స్ఫూర్తిదాయకం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో గిరిపుత్రులు, గిరిజనుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. పటాన్ చెరు మండలం భానూరు పరిధిలోని బిడిఎల్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి రూ.15 లక్షల సొంత నిధులు అందజేస్తున్నట్లు ప్రకటించారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మైత్రి మైదానం నుంచి జీఎంఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించగా ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తరువాత తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు దేనని తెలిపారు. గిరిజనుల కోసం విద్య, ఉపాధి, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించామని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థుల ఉన్నత విద్య కోసం ప్రత్యేక ఉపకార వేతనాలు అందిస్తున్నామని, ప్రతి రంగంలో గిరిజన బిడ్డలు ఉన్నత స్థానాల్లో నిలుస్తుండటం గర్వకారణమన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని వెలిమెల, కొల్లూరు, రాళ్లకత్వ, ఐలాపూర్, కొత్తపల్లి తండాలలో సొంత నిధులతో శ్రీ భవానీ మాత సేవాలాల్ మహారాజ్ దేవాలయాలు నిర్మించామని గుర్తు చేశారు. జయంతులు, వర్ధంతుల సమయంలోనే కాకుండా మహనీయుల బోధనలను ఎల్లప్పుడూ ఆచరించాలని సూచించారు. మానవ జన్మను సార్థకం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించడం ప్రారంభమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను ముత్తమ్మ సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, బంజారా సంక్షేమ సంఘం, బంజారా ఉద్యోగ సంఘం ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు భారీగా పాల్గొన్నారు.

## వార్డుల్లో సుడిగాలి పర్యటన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చైర్మన్ ప్రశాంత్ దిలీప్ అడుగులు





- జమ్మికుంట అభివృద్ధికి కంకణబద్ధుడు రంగంలోకి దిగిన మున్సిపల్ చైర్మన్.
- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ బిజీ బిజీ వార్డుల సందర్శన,
- చైర్మన్‌ను ఘనంగా సన్మానించిన హమాలీ సంఘం,సమస్యలు పరిష్కరిస్తామని భరోసా.
- ప్రజల ముంగిటకే మున్సిపల్ పాలన.
- సమస్యలు విన్న చైర్మన్, తక్షణ పరిష్కారానికి హామీ.

హుజురాబాద్ జమ్మికుంట ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా శనివారం పలు వార్డుల్లో పర్యటించడంతో పాటు, పలు సంఘాల నాయకులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**వార్డుల్లో చైర్మన్ ప్రశాంత్, వైస్ చైర్మన్ ముంతాజ్ ఆలీ పర్యటన**

ప్రజా సమస్యలపై ఆరా మున్సిపల్ పరిధిలోని 4వ, 20వ వార్డుల్లో చైర్మన్ ప్రశాంత్ కుమార్,వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ మొహమ్మద్‌తో కలిసి పర్యటించారు.

**మున్సిపాలిటీ ప్రజా సమస్యలు**

స్థానిక ప్రజలు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన చైర్మన్, త్వరలోనే పనులు చేపట్టి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**హమాలీ సంఘం నాయకులతో భేటీ**

మున్సిపల్ చైర్మన్‌ను హమాలీ సంఘం నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చైర్మన్ కి వివరించారు. దీనిపై ఆయన స్పందిస్తూ, కార్మికుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఉంటుందని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

**మోత్కులగూడెం భూలక్ష్మి మహాలక్ష్మి అమ్మవార్ల దర్శనం**

అనంతరం మోత్కులగూడెంలోని భూలక్ష్మి మహాలక్ష్మి అమ్మవార్లను చైర్మన్ ప్రశాంత్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు, యువకులు, నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. జమ్మికుంట మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులు వేగవంతం చేస్తానని ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి రాము, దిడ్డి రాము, విష్ణు, తిరుపతి, బిట్ల తిరుపతి, కుమార్, సతీష్ హమాలి సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 01 వరకు ఈ-స్కూటర్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు

పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక )

మైనారిటీ శాఖ ద్వారా ఈ-స్కూటర్ కోసం అర్హులైన మైనారిటీ అభ్యర్థులు మార్చి 1 నాటికి ఆన్లైన్లో తమ దరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీల సంక్షేమం కోసం 2025-26 సంవత్సరంలో ఆర్థిక సహాయ కింద నిరుద్యోగ మైనారిటీ (ముస్లిం, సిక్కు, బౌద్ధ, జైన మరియు పార్శి) యువత (పురుషులు) సాధికారత కోసం ఇ-స్కూటర్లు పంపిణీ చేయుటకు స్వయం ఉపాధిని అందించడానికి తెలంగాణ ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభించిందన్నారు .పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన మైనారిటీ నిరుద్యోగ యువత (పురుషుల) కు తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా లక్షా 50 వెల రూపాయల విలువగల ఈ-స్కూటర్ 80% సబ్సిడీతో అందిస్తామని అన్నారు. మైనార్టీ వర్గానికి చెందిన అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో మార్చ్ 1 లోగా దరఖాస్తు చేసుకోవాలని, వీరికి 21 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని, అభ్యర్థి 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, కుటుంబంలో ఒకరికి మాత్రమే పథకం అందుతుందని, అభ్యర్థికి ఆర్టిఏ జారీ చేసిన డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, ఉబర్ / రాపిడో / ఓలా, ఇతర సర్వీస్ ప్రొవైడర్లతో క్రమం తప్పకుండా పనిచేస్తానని దరఖాస్తుదారు స్వీయ ప్రకటన కలిగి ఉండాలని, దరఖాస్తుదారుడి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలకు రూ. 1.5 లక్షలు మరియు పట్టణ ప్రాంతాలకు రూ. 2 లక్షలు మించకూడదని, ఈ-స్కూటర్ తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ హామీ కింద ఉండాలన్నారు. గత ఐదు సంవత్సరాలలో తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ యొక్క ఏ పథకం నుండి తాను ప్రయోజనం పొందలేదని దరఖాస్తుదారు స్వీయ ప్రకటన, డ్రైవింగ్ లైసెన్స్ పై ఎటువంటి కేసు ఉండకూడదని తెలిపారు.ఈ-స్కూటర్ పథకం కోసం దరఖాస్తులను 01.03.2026 నాటికి కార్పొరేషన్ పోర్టల్ https://tgobmms.cgg.gov.in/ లో నమోదు చేసుకోవాలని, ముఖ్యమైన పత్రాలను ఆన్. లైన్ దరఖాస్తుతో పాటు సంబంధిత ఎంపిడిఓ/ మున్సిపల్ కమిషనర్ కార్యాలయములో సమర్పించాలని కావున అర్హత కలిగిన మైనారిటీలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాల కోసం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయము, రూమ్ నెం.232, ఫస్ట్ ఫ్లోర్, ఐడి ఓ సీ, పెద్దపల్లి నందు సంప్రదించగలరు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నిరుపయోగ వాహనాల పై మున్సిపాలిటీ చర్యలు

- 24 గంటల్లో తొలగించకపోతే స్వాధీనం

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక



అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని బొల్లారం డివిజన్‌లో రోడ్డు పక్కన కొన్ని రోజులుగా నిలిపి ఉంచిన నిరుపయోగ వాహనాల చుట్టూ చెత్త పేరుకుపోతుండడంతో ప్రజల ఆరోగ్యానికి ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని గమనించిన మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిరుపయోగంగా ఉన్న వాహనాలకు హెచ్చరిక స్టిక్కర్లు అంటించారు. 24 గంటల్లో వాహనాలను తొలగించకపోతే మున్సిపల్ సిబ్బంది స్వాధీనం చేసుకుని తొలగిస్తామని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు రోడ్లపై నిరుపయోగ వాహనాలు నిలిపి పెట్టకుండా సహకరించాలని కోరారు.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



పల్లెల సర్వతో ముఖాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా సర్పంచులు అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో నిర్వహించిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణలో పొందిన అవగాహనను గ్రామాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శక పాలన అందించడం సర్పంచుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అన్ని వర్గాల సమన్వయంతో గ్రామాల సమగ్రాభివృద్ధి సాధించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి స్పందించాలని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో మమేకమై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీలను ఆదర్శవంతమైన స్థానిక సంస్థలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో మరియు ఇన్‌చార్జ్ జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి, డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు మరియు ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# పూర్తిగా దగ్ధమైన పరమేశ్వర్ డ్రిప్ ఫ్యాక్టరీ కోట్ల ఆస్తి నష్టం





- పరమేశ్వర్ డ్రిప్ ఫ్యాక్టరీని సందర్శించిన ఆలంపూర్ శాసనసభ్యులు విజయుడు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)21/02/26

జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి కొన్ని కోట్ల రూపాయల విలువైన పరమేశ్వర్ డ్రిప్ ఫ్యాక్టరీ పూర్తిగా మంటల దాగిదగ్ధమైంది.ఈ దుర్ఘటన తెలుసుకున్న ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు అయిజ మండల బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వావిలాల రంగారెడ్డి అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ తక్షణం స్థలానికి చేరుకున్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డి గారిని, కుటుంబ సభ్యులను పరామర్శించి, మంటల్లో దగ్ధమైన ఫ్యాక్టరీని స్వయంగా పరిశీలించారు.

ఎమ్మెల్యే శ్రీ విజయుడు మాట్లాడుతూ:

"కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు కష్టపడి నిర్మించిన ఈ ఫ్యాక్టరీ మంటలకు బలైపోవడం అతి బాధాకరం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా, అలంపూర్ నియోజకవర్గంలో అగ్నిమాపక ఫైర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం, అధికారులను కోరుతున్నాను.

# కామారెడ్డిలో పొలిటికల్ సెగ రణరంగంగా మారిన పరిస్థితి

- బీజేపీ, కాంగ్రెస్ మధ్య సవాల్ ప్రతి సవాల్!

కామారెడ్డి, ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక పట్టణ ప్రతినిధి )



కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాజకీయ వేడి ఒక్కసారిగా కట్టలు తెంచుకుంది. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మరియు కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మధ్య గత కొన్ని రోజులుగా సాగుతున్న మాటల యుద్ధం కాస్తా.. నేడు ప్రత్యక్ష ఘర్షణకు దారితీసింది. దీంతో కామారెడ్డి పట్టణం ఒక్కసారిగా రణరంగంగా మారింది.

ఘర్షణకు దారితీసిన పరిస్థితులు:

మున్సిపల్ రాజకీయాలు మరియు అభివృద్ధి పనులపై ఇరు నేతల మధ్య మొదలైన 'సవాల్ - ప్రతి సవాల్' ఉద్రిక్తతలకు బీజం వేసింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ శ్రేణులు బీజేపీ కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వడంతో వాతావరణం వేడెక్కింది.

బీజేపీ కార్యాలయం వద్ద హైటెన్షన్:

నేడు భారీ సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు, నేత కాటిపల్లి వెంకటరమణారెడ్డికి వ్యతిరేకంగా బీజేపీ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. "కాటిపల్లి డౌన్ డౌన్ " అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేయడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. తమ నాయకుడి కార్యాలయం ముందే నిరసన తెలపడాన్ని జీర్ణించుకోలేని బీజేపీ శ్రేణులు కూడా ఎదురుదాడికి దిగాయి.

దాడిలో ధ్వంసమైన కారు:

ఇరు వర్గాల మధ్య తోపులాట తీవ్రస్థాయికి చేరడంతో పరస్పరం రాళ్ల దాడి చేసుకున్నారు. ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ నేత వాహనం పై విరుచుకుపడ్డారు. ఈ దాడిలో ఒక కారు అద్దాలు పూర్తిగా ధ్వంసమై, వాహనం ధ్వంసమైంది.

పోలీసుల చొరవతో అదుపులోకి పరిస్థితి:

పరిస్థితి విషమించడంతో రంగంలోకి దిగిన పట్టణ పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టేందుకు శతవిధాలా ప్రయత్నించారు. భారీగా మోహరించిన పోలీసులు ఇరు పార్టీల ముఖ్య నేతలను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతానికి పట్టణంలో 144 సెక్షన్ తరహా వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ అదనపు బలగాలను రంగంలోకి దించినట్టు సమాచారం.

# మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ పై జిల్లాస్థాయి శిక్షణ

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక)



జిల్లాలో మీసేవ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడమే లక్ష్యంగా ఐడీఓసి కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం జిల్లాలోని నయాబ్ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జీపీవోలకు మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ, మీసేవ కేంద్రాల్లో స్వీకరించే దరఖాస్తులను వేగవంతంగా మరియు పారదర్శకంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగం అత్యంత కీలకమని తెలిపారు. యాప్ ద్వారా క్షేత్రస్థాయిలోనే ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేసి తక్షణమే పోర్టల్‌కు అప్‌డేట్ చేయవచ్చని వివరించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా అధికారులు దరఖాస్తుదారుల నివాసానికి వెళ్లి సంబంధిత వివరాలను యాప్‌లో నమోదు చేయడం, జియో-ట్యాగ్‌తో కూడిన లైవ్ ఫోటోలను అప్‌లోడ్ చేయడం వల్ల నకిలీ దరఖాస్తులకు అవకాశం లేకుండా పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. భౌతిక ఫైళ్ల కదలిక అవసరం లేకుండా పూర్తిగా డిజిటల్ విధానంలోనే పరిశీలన పూర్తయ్యే విధంగా వ్యవస్థ ఉండటంతో, ముఖ్యంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల దరఖాస్తులు త్వరితగతిన ఆమోదం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు . యాప్ ద్వారా సేకరించిన సమాచారం నేరుగా మీసేవ పోర్టల్‌కు అనుసంధానమై డేటా తక్షణమే అప్‌డేట్ అవుతుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లాలోని సుమారు 160 మంది జీపీవోలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, 40 మంది నయాబ్ తహసీల్దార్లు మరియు 15 మంది ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. యాప్ డౌన్‌లోడ్ విధానం, లాగిన్ ప్రక్రియ, ఫీల్డ్ వెరిఫికేషన్ నమోదు, ఫోటో అప్‌లోడ్, రిపోర్ట్ సమర్పణ తదితర అంశాలపై ప్రదర్శనతో కూడిన సమగ్ర అవగాహన కల్పించారు. అధికారుల సందేహాలకు వివరణాత్మక సమాధానాలు అందించి, యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో మీసేవ సేవలను మరింత పారదర్శకంగా మరియు సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు నాణ్యమైన సేవలను వేగవంతంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు సకాలంలో టీకాలు వేయించండి: సర్పంచ్ సమ్మయ్య



పినపాక నియోజకవర్గ ప్రతినిధి, తెలంగాణ పత్రిక , ఫిబ్రవరి 21.

పొట్లపల్లి గ్రామపంచాయతీ ప్రజలు పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలని సర్పంచ్ సమ్మయ్య సూచించారు. పినపాక మండలం పోట్లపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన టీకా కేంద్రాన్ని ఆయన శనివారం పరిశీలించి, అక్కడి సౌకర్యాలు మరియు వైద్య సేవలను వివరంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యుల సూచనల మేరకు పుట్టిన శిశువుల నుండి 18సంవత్సరాల లోపు పిల్లల వరకు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. టీకాలు పిల్లలను అనేక అంటురోగాల నుండి రక్షిస్తాయని, ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.గ్రామంలో టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు సహకరించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

## నిజామాబాద్ నగర మేయర్ కు ఘన సన్మానం




భిక్కనూరు ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక మండల పరిధినిధి)

భిక్కనూరు మండలంలోని రామేశ్వర్ పల్లి,భిక్కనూరు,రాజంపేట గ్రామంలో గల బంధువులను కలవడానికి నిజామాబాద్ నగర మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్ ముదిరాజ్ దంపతులను శనివారం వచ్చిన శుభసందర్భంలో రామేశ్వర్ పల్లిలో శ్రీవనదుర్గ (పెద్దమ్మ) దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదల స్వీకరించారు, ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఈ ప్రాంతాలలో బంధువులు ఉన్నందున వారిని మర్యాద పూర్వకంగా కలవడానికి వచ్చిన అని తెలిపారు, సందర్భంగా కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్, కామారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గజ్జెల భిక్షపతి,కామారెడ్డి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు అతిమాముల శ్రీధర్ ,రామేశ్వర పల్లి గ్రామ ఉపసర్పంచ్ వినోద్ గౌడ్, పుట్టు కొక్కుల రాజు,తేలు ధర్మస్వామి కలిసి మేయర్ దంపతులను ఘనంగా సన్మానించారు ఈ క్రమంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 108 అంబులెన్స్‌ల పై సమగ్ర తనిఖీ



కొత్తగూడెం ఆర్సి, ఫిబ్రవరి 21: (తెలంగాణ పత్రిక)

జిల్లాలో నడుస్తున్న 108 అంబులెన్స్ వాహనాలపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ సమగ్ర తనిఖీ మరియు ఆడిట్ నిర్వహించారు. ప్రజలకు అత్యవసర వైద్య సేవలు వేగవంతంగా, సమర్థవంతంగా అందుతున్నాయా అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీ సందర్భంగా అంబులెన్స్ వాహనాల బయటి, లోపలి పరిస్థితులను పరిశీలించడంతో పాటు టైర్లు (స్టెప్నీ సహా), హెడ్‌లైట్లు, ఇండికేటర్లు, సైరన్, పీఏ సిస్టమ్ పనితీరు,జీపీఎస్ వ్యవస్థ, ఇంధన స్థాయి మరియు లాగ్‌బుక్ నిర్వహణను తనిఖీ చేశారు. అదేవిధంగా ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ల చెల్లుబాటు స్థితిని కూడా ధృవీకరించారు. వైద్య పరికరాల పరంగా ఆక్సిజన్ సిలిండర్ ప్రెషర్ స్థాయి, వయోజనులు మరియు పిల్లల కోసం బీవీఎం, సక్షన్ యంత్రం, బీపీ యంత్రం, స్టెతస్కోప్, గ్లూకోమీటర్, పల్స్ ఆక్సీమీటర్, స్ట్రెచర్, స్పైన్ బోర్డ్, సర్వైకల్ కాలర్లు, డెలివరీ కిట్ తదితర అత్యవసర పరికరాల లభ్యతను పరిశీలించారు. అలాగే ఔషధ కిట్‌లో అడ్రినలిన్, అట్రోపిన్, డెక్స్ట్రోస్, ఐవీ ద్రావణాలు వంటి అత్యవసర మందుల నిల్వలు, గడువు తేదీలను సమీక్షించారు. అంబులెన్స్‌ల శుభ్రత, లినెన్ పరిస్థితి, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, పీపీఈ కిట్లు, హ్యాండ్ శానిటైజర్ల లభ్యతను కూడా అధికారులు పరిశీలించారు. ప్రజలకు అత్యవసర సేవలు ఎటువంటి లోపాలు లేకుండా అందించాలనే లక్ష్యంతో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని డాక్టర్ తుకారాం రాథోడ్ తెలిపారు.

## మధు పార్క్ అపార్ట్మెంట్ పట్ల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం.

- మాజీ మేయర్ లతా ప్రేమ్ గౌడ్.
- నేడు బాధితులను కలవనున్న మాజీ మంత్రి హరీష్ రావు



రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని బండ్లగూడ జాగిర్ 121,122,123 వార్డు హైడ్రా బాధితులను నేడు మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు కలవనున్నట్లు బండ్లగూడ మాజీ మేయర్ లతా ప్రేమ్ గౌడ్ తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మూసీ సుందరీకరణ పేరుతో మధు పార్క్ అపార్ట్మెంట్ మీద కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న దారుణమైన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. మూసి పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను భయ బ్రాంతులకు గురిచేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మాజీ మంత్రివర్యులు శ్రీ హరీష్ రావు, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి నేడు ఉదయం 9.30 నిమిషాలకు మధు పార్క్ దగ్గరికి రానన్నట్లు తెలిపారు.మధు పార్క్ బాధితులు, ప్రజలు పాల్గొనాలని పేర్కొన్నారు.

## గ్రామ సభల పై ప్రజలకు అవగాహన కల్పించాలి

- గురిజాల శ్రీధర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, తెలంగాణ పత్రిక



గ్రామ పంచాయితీలలో రెండు నెలలకు ఒకసారి జరిగే గ్రామ సభలకు సర్పంచులు, గ్రామ కార్యదర్శి స్థానిక ప్రజలకు గ్రామంలో నెలకొన్న సమస్యలపై, అలాగే అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామ సభలకు పాల్గొనే విధంగా అవగాహన కల్పించాలని బోయిన్పల్లి మండలసిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.గ్రామసభలలో గ్రామంలో ఉన్నటువంటి గవర్నమెంట్ అనుసంధానంగా ఉన్న సిబ్బంది అనగా ఆశ వర్కర్, అంగన్వాడి, స్కూల్ హెడ్మాస్టర్, విద్యుత్ హెల్పర్, తదితర విభాగాల సిబ్బందితో కూడా గ్రామసభ నిర్వహిస్తే సమస్యల పరిష్కారానికి వేదిక అవుతుంది కాబట్టి మిగతా విభాగాల సిబ్బందిని కూడా గ్రామసభలకు పాల్గొనే విధంగా జిల్లా స్థాయిలో కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలు జారీచేయాలని కోన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణికి ఘన సత్కారం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్లజిల్లా సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్గా రెండవసారి బాధ్యతలు చేపట్టిన జిందం కళా చక్రపాణి శనివారం పలువురు ప్రముఖులు కలిసి ఘనంగా సత్కరించారు. జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ బందారపు బాల్ రెడ్డి, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి చింత కింది కిషన్, మరియు వైస్ ప్రెసిడెంట్ బుచ్చిలింగ సంతోష్ గౌడ్ చైర్పర్సన్ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## లక్ష్మీకాంత్ రెడ్డి సొంత నిధులతో వేయించిన ఐమాక్స్ లైట్లు

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 21



అమరచింత మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్లు ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరచింత మండలం పరిధిలోని గ్రామాల అభివృద్ధిలో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని పదవిలో ఉన్న లేకున్నా గ్రామ అభివృద్ధిలే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన అన్నారు అమరచింత అభివృద్ధికి ఎంపీ డీకే అరుణ అమ్మ నిధులను కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కౌన్సిలర్లు మేరువ రాజు వేద విష్ణు చింతన బిజెపి సీనియర్ వెంకటేశ్వర్లు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ హరీష్ చంద్రగట్టు ఉప సర్పంచ్ నరసింహ మండల అధ్యక్షురాలు మంగ లావణ్య రూరల్ అధ్యక్షులు మల్లారెడ్డి కార్యదర్శి సురేందర్ రెడ్డి వార్డు మెంబర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లా నుండి నాలుగు ప్రాజెక్టులు ఎంపిక

- అభినందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 21



జనవరి 7 నుండి 9 వరకు మూడు రోజులపాటు కామారెడ్డి విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా విద్యార్థులు ప్రతిభను చాటారు. సీనియర్ విభాగంలో పాల్గొన్న నాలుగు ప్రాజెక్టులను జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు రాష్ట్రం నుండి జాతీయస్థాయికి 21 ప్రాజెక్టులు ఎంపిక చేయగా అత్యధికంగా మెదక్ జిల్లా నుండి నాలుగు ప్రాజెక్టులు ఎంపిక , ఎంపికైన విద్యార్థులను గైడ్ టీచర్ లను కలెక్టర్ రాహుల్ రాజ్ మరియు అదనపు కలెక్టర్ నగేష్ గార్లు అభినందించారు.

ఎంపికైన ప్రాజెక్టుల వివరాలు

1. బి.మహతి గీతా హైస్కూల్ తూప్రాన్ వ్యర్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్ లకు ప్రత్యామ్నయం అనే అంశం, 2.అక్షయ్ సిద్ధార్థ రూరల్ హై స్కూల్ మాచవరం ఎమర్జింగ్ టెక్నాలజీ అనే అంశం, 3. గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చికోడ్ లింగాయపల్లి నీటి సంరక్షణ మరియు నిర్వహణ అంశం, 4. ఆఫీ ఫా సరస్వతీ కాన్వెంట్ హై స్కూల్ మెదక్ వినోద భరిత గణితం . జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులు ఇదే స్ఫూర్తి తో జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాణించి జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు వీరితో పాటు సౌత్ ఇండియా సైన్స్ ఎగ్జిబిషన్ లో టీచర్ విభాగంలో ప్రథమ స్థానం పొందిన ZPHS కొడుపాక ఉపాధ్యాయుడు వెంకట రమణ ను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ASO నవీన్ మరియు గైడ్ టీచర్‌లు పాల్గొన్నారు.

## సామ్రాజ్య వాదానికి కొమ్ము కాస్తున్న బీజేపీ విధానాలను తిప్పికొట్టాలి

- ప్రపంచ విప్లవాలకు మార్గదర్శి మార్క్స్ ఎంగెల్స్ కమ్యూనిస్ట్ ప్రణాళిక
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక)




స్థానిక మంచికంటి భవనంలో శనివారం రెడ్ బుక్ డే కార్యక్రమం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ పెట్టుబడిదారి దోపిడి అనే కబంధ హస్తాలలో చిక్కుకున్న ప్రపంచ శ్రామికులకు ఒక దిశ నిర్దేశం చూపినది 178 ఏళ్ల క్రితం కారల్ మార్క్స్ రాసిన కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక అని, దానికి నిదర్శనం ప్రతి ఏటా ఫిబ్రవరి 21న రెడ్ బుక్ డే గా జరుపుకుంటాం అని వారు అన్నారు. అమెరికా పెట్టుబడిదారులకు, ప్రజా వ్యతిరేక శక్తులకు కొమ్ముకాస్తు ప్రపంచ దేశాల మధ్య యుద్ధోన్మాదాన్ని రెచ్చ గొడుతుంది. ప్రపంచ దేశాల మీద తన ఆధిపత్యం కోసం సుంకాలను విధిస్తూ , తన బెదిరింపులకు లొంగని వారి దేశాల మీద దాడులు చేసి వారిని బంధీలుగా తీసుకొని పోతున్నారు. అంతర్జాతీయ న్యాయ వ్యవస్థను, అలానే ఐక్యరాజ్య సమితిని సైతం లెక్క చేయకుండా తన సామ్రాజ్యవాద వైఖరిని అమెరికా ప్రదర్శిస్తున్నదని వారు అన్నారు.ప్రపంచంలో ఇంత జరుగుతున్నప్పటికీ, మన దేశం మీద అమెరికా సుంకాల దాడి చేస్తున్నప్పటికీ విశ్వగురువుగా చెప్పుకునే భారతదేశ ప్రధాని నోరు విప్పకపోవడం, అమెరికా విధానాలను ప్రోత్సహించడం సిగ్గుచేటు అని వారు విమర్శించారు. దేశంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ పార్టీ మత, ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ, భారత ఐక్యతను విచ్ఛిన్నం చేసే శక్తులు, నేడు పాలకులుగా తయారయ్యారని, దేశభక్తితో మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమని, నినాదంతో ముందుకు సాగుతు న్నామని, ప్రాంతాల మధ్య, కులాల మధ్య, మతాల మధ్య, చిచ్చులు రేపే, వారిని అధికారం నుంచి దించేదాకా, విప్లవ ఉద్యమాలు సృష్టించడానికి కారల్ మార్క్స్ రాసిన కమ్యూనిస్టు మేనిఫెస్టో పఠనం ఎంతైనా అవసరం అని వారు అన్నారు. ప్రపంచ చరిత్రలో సామ్రాజ్యవాదాన్ని మట్టి కరిపించి ప్రజా రాజ్యాన్ని ఏర్పాటు చేసిన చరిత్ర సోషలిజానికి ఉందని.నేడు ప్రపంచంలో సోషలిజంకి ఆదరణ పెరుగుతుందని,దీనికి నిదర్శనమే సామ్రాజ్యవాద దేశమైన అమెరికా నడి బొడ్డులో ఉన్న న్యూయార్క్ మేయర్ గా సోషలిస్ట్ భావాలు ఉన్న వ్యక్తి గెలవడం అని అన్నారు.శ్రీలంకలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పాటైనదని అన్నారు. మార్క్సిస్టు సాహిత్యానికి కూడా ఆదరణ పెరిగిందని సోషలిజానికి భవిష్యత్ లేదు అనేవారికి సొసలిజమే ప్రత్యామాయం అని చెప్పాల్సిన బాధ్యత కమ్యూనిస్టులు,అభ్యుదయ శక్తులపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య ఎంబి నర్సారెడ్డి అన్నవరపు సత్యనారాయణ కారం పుల్లయ్య కె బ్రహ్మచారి లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ కున్సోత్ ధర్మ ఎస్ఎ నబీ నిమ్మల వెంకన్న చిరంజీవి నాయుడు జిలకర పద్మ దొడ్డాకుల లక్ష్మి నారాయణ వీర్ల రమేష్ భూక్యా రమేష్ యాస నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైరస్ అనుమానంతో వీధి కుక్కల సంచారం ఏటూరు నాగారంలో ఉత్కంఠ వాతావరణం

- గ్రామ పంచాయతీ పశువైద్య శాఖ నిర్లక్ష్యం ప్రాణభయంతో గడుపుతున్న ప్రజలు.

ఏటూరునాగారం, ఫిబ్రవరి 21తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో వీధి కుక్కలకు ప్రమాదకర వైరస్ సోకినట్లు అనుమానాలువ్యక్తమవుతుండటంతో ప్రజల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. పట్టణంలోని పలు గల్లీలు, కాలనీలలో బొచ్చు పూర్తిగా ఊడిపోయి, శరీరం పై గాయాలతో సంచరిస్తున్న అనారోగ్య కుక్కలు కనిపిస్తుండటంతో స్థానికులు ప్రాణభయంతో గడుపుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ కుక్కలు గుంపులుగా తిరుగుతూ అసహజంగా ప్రవర్తిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. వీటి శరీరంపై గాయాలు, చర్మవ్యాధి లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో చిన్నారులను బయటకు పంపేందుకు కూడా తల్లిదండ్రులు భయపడుతున్న దుస్థితి నెలకొంది. రేబీస్ వంటి వైరస్ వ్యాధులు సోకిన కుక్కలైతే ప్రజలకు ప్రాణహాని కలిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో కుక్కలు వ్యక్తులపై దాడి చేయడానికి ప్రయత్నించిన ఘటనలు చోటుచేసుకున్నట్లు సమాచారం. ఇంతటి ప్రమాదకర పరిస్థితి నెలకొన్నప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు, సంబంధిత పశువైద్య శాఖ సిబ్బంది ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. తక్షణమే ప్రత్యేక పశువైద్య బృందాన్ని రంగంలోకి దించి అనారోగ్యంగా ఉన్న వీధి కుక్కలను గుర్తించి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన టీకాలు ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే తీవ్ర అనారోగ్యంతో ఉన్న కుక్కలను పట్టుకుని చికిత్స అందించి ప్రజలకు ఎలాంటి ప్రమాదం కలగకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. వీధి కుక్కల నియంత్రణకు అత్యవసరంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాటి సంఖ్యను నియంత్రించడంతో పాటు పారిశుధ్య చర్యలను కట్టుదిట్టం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి అత్యవసర చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మండలాలు దాటి పోతున్న మద్యం

- వైన్ షాప్ లేని గ్రామాల్లోనూ ఎర్రమందు ప్రవాహం

తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 21, ఏటూరు నాగారం:



ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో మద్యం అక్రమ రవాణా ఆందోళనకరంగా మారింది. అధికారిక వైన్ షాపులు లేని గ్రామాల్లో కూడా మద్యం సులభంగా లభించడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మండల సరిహద్దులు దాటి ఇతర ప్రాంతాల నుంచి మద్యం తరలించి గ్రామాల్లో రహస్యంగా విక్రయిస్తున్నట్లు సమాచారం. సాయంత్రం సమయాల్లో కొంతమంది వ్యక్తులు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్ల ద్వారా మద్యం తీసుకువచ్చి కిరాణా దుకాణాలు, టీ షాపులు లేదా ఇళ్ల వద్ద అక్రమంగా విక్రయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారిక అనుమతులు లేకుండా బెల్ట్ షాపుల తరహాలో నడుస్తున్న ఈ విక్రయాలు గ్రామాల్లో సామాజిక సమస్యలకు దారితీస్తున్నాయి. యువత మద్యం బారిన పడుతున్నారని, కుటుంబాల్లో కలహాలు పెరుగుతు న్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాపులు లేని గ్రామాల్లోనూ మద్యం విస్తృతంగా లభించడం పట్ల ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ వ్యవహారం పై ఎక్సైజ్ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. మండల సరిహద్దుల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణాను అరికట్టాలని కోరుతున్నారు. అక్రమ మద్యం విక్రయాలపై తక్షణమే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# మంచి చేసే వారికి ఎల్లప్పుడూ భగవంతుని ఆశీస్సులు ఉంటాయి





**- రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక:**

మంచి చేసే వారికి ఎల్లప్పుడూ భగవంతుని ఆశీస్సులు ఉంటాయని రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలం కొడవటంచ లో శనివారం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సభాపతి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 12.15 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక శాసనసభ్యులు కోరిన విధంగా అదనపు నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సభాపతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఆలయ పునః ప్రతిష్ఠకు సంబంధించిన సంప్రోక్షణ కార్యక్రమాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. పునః ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య యాగశాల కార్యక్రమాలు, కుంభాభిషేకం, మహాపూర్ణాహుతి వంటి శాస్త్రోక్త క్రతువులు నిర్వహించబడగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలేకాక సామాజిక ఐక్యతకు ప్రతీకలని తెలిపారు. కొడవటంచలోని ఈచారిత్రక దేవాలయం పునఃప్రతిష్ఠ జరగడం శుభసూచకమని పేర్కొన్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పి సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, దేవాలయ చైర్మన్ సంపత్ రావు, ఈఓ మహేష్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ భిక్షువుల శాంతి యాత్రకు జై భీమ్ అసోసియేషన్ ఘన స్వాగతం






**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక**

ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ కర్ణాటకలోని గుల్బర్గా నుండి తెలంగాణలోని నాగార్జున సాగర్ బుద్ధవనం వరకు థాయిలాండ్- ఇండియా బౌద్ధ భిక్షువులు చేపట్టిన శాంతి యాత్ర ( ధమ్మయాత్ర ) కు ఉప్పల్ లో జై భీమ్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఘన స్వాగతం పలికారు ఈ ధమ్మయాత్ర శనివారం ఉదయం రామంతాపూర్ లోని సెయింట్ జాన్ రీజినల్ సెమినరీ చర్చ్ నుండి బయలుదేరి ఉప్పల్ రింగ్ రోడ్డు లోనీ నాలెడ్జి పార్క్ లో గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది. బాబాసాహెబ్ విగ్రహానికి బౌద్ధ భిక్షువులు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఆ తర్వాత శాంతి యాత్ర నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద గల మంగళ గ్రానైట్ మార్ట్ వద్దకు చేరుకుంది. అక్కడ భిక్షువులందరూ కొద్దిసేపు విశ్రాంతి తీసుకోగా వారికి ధమ్మపద ఫీలోమత్ సొసైటీ (డీ.పీ.ఎస్) సభ్యులు జై భీమ్ అసోసియేషన్ సభ్యులు తాగు నీరు, పండ్లు, బిస్కట్ లను పంపిణీ చేశారు ఈ యాత్రలో ధమ్మపద ఫీలోమత్ సొసైటీ (డీ.పీ.ఎస్) జై భీమ్ అసోసియేషన్ సభ్యులు, బౌద్ధ ఉపాసికా - ఉపాసకులు, అంబేద్కరిస్టులు, మానవీయ వాదులు పలువురు పాల్గొని నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద వారికి వీడ్కోలు పలికారు.

# రామంతపూర్‌లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**- రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక**




రామంతపూర్ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగారామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలోలి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి హాజరై, తన చేతుల మీదుగా దోమల నివారణ మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూయువత ప్రజాసేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ ఇలాంటి ప్రజారోగ్య కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. రామంతపూర్ డివిజన్ ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న యువ నాయకుడు మహమ్మద్ రఫీక్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి మహమ్మద్ తోఫీక్ పూస సత్తయ్య, నవీన్, ప్రమోద్, చిక్క సత్యనారాయణ, నర్సింహా రెడ్డి, రవీందర్ రెడ్డి, ఆదినారాయణ గౌడ్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, నామ్ రాజి రెడ్డి, బొక్క సురేష్, గరిక సుధాకర్, సందీప్, భాస్కర్, మొగిలి లింగం, బెస్త భాస్కర్, షాగ శ్రీధర్, సామ్యూల్, ఎండి నయీమ్, ముత్యాల జంగయ్య, సుర్వి సంతోష్, సీమకల్లా జంగయ్య, మిట్టు గౌడ్, కేబుల్ అశోక్, సచిన్, అశోక్, గాయత్రి గౌడ్, అంబికా, మెంగా శోభ, అనిత, సునీత, ఎండి షకీల్, పూస బాలరాజ్, పూస మల్లికార్జున్, మహేష్, రవి, సూరి, ఐకాన్ ఎండి మతిన్, స్వామి మధు, సుధాకర్, సాయి, బాలు, ఎండి జహంగీర్, ఎండి మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ బీరప్ప గడ్డ డివిజన్ల అభివృద్ధికే నిధులు కేటాయించండి

**- మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక**



మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ మరియు బీరప్ప గడ్డ డివిజన్‌ల అభివృద్ధికై నిధులు కేటాయించాల్సిందిగా కోరుతూ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా తార్నాక హుడా కాంప్లెక్స్ లోని కమిషనర్ కార్యాలయంలో వారిని కలిసి, శాలువాతో సత్కరించి డివిజన్ అభివృద్ధికే నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. అనంతరం గీతా ప్రవీణ్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తో మాట్లాడుతూ హైకోర్టు కాలనీ నాచారం చెరువుకి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి 30 కోట్ల నిధులు సాంక్షన్ చేయించిన విషయాన్ని గుర్తు చేస్తూ వెంటనే చెరువు సుందరీ కరణ లో భాగంగా చెరువులోని నీటిని వెంటనే ఖాళీ చేయించి గుర్రపు డెక్క తొలగించే పనులను చేపట్టాల్సిందిగా కోరడం జరిగింది, గుర్రపు డెక్క వల్ల దోమల బెడద తో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని యుద్ధ ప్రాతిపదికన గుర్రపు డెక్క తొలగించే పనులు వెంటనే ప్రారంభించాల్సిందిగా కోరడం జరిగిందిఅదేవిధంగా చిల్కానగర్ బీరప్ప గడ్డ డివిజన్లోని కొన్ని ప్రాంతాలలో డ్రైనేజ్ పైప్ లైన్‌ల పనులు పూర్తి అయిన వీధులలో సిసి రోడ్ల కొరకు, స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ ల కొరకు, కమ్యూనిటీ హాల్లో కొరకు నిధులు కేటాయించాల్సిందిగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి వీలైనంత త్వరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్,శ్యామ్, బాలు మొదలగు వారు పాల్గొన్నారు.

# పాపన్నపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం




**పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 21:(తెలంగాణ పత్రిక)**

పాపన్నపేట ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం తెలుగు ఉపాధ్యాయులు అంజాగౌడ్ నాగరాజు నర్సింలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు 'మాతృభాషలోనే మాట్లాడు కుందాం' అనే అంశం పై ఎలాంటి ఇతర భాషా పదాలు వాడకుండా తెలుగు లో ఉపన్యాస పోటీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ మాట్లాడుతూ మాతృభాషలోనే అన్ని రంగాలలో రాణిస్తారని ఇతర భాషలపై పట్టు సాధిస్తారని అన్నారు. గెలుపొందిన విజేతలకు నగదు తో పాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్ ,కృష్ణ కాంత్ ,యాదయ్య ,నింగప్ప, వేణుగోపాల్ రెడ్డి ,ఇందిర, పద్మ, లక్ష్మి ,రజిత, సుభాష్,శ్రీనివాస్ మహమూద్, ,నందిని పాల్గొన్నారు.

# అన్నోజిగూడలో ఘనంగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన జె ఎస్ ఆర్ షోరూం ప్రారంభోత్సవం.




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక**

అన్నోజిగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈవి జే ఎస్ ఆర్ (ఈవి ) ద్విచక్ర వాహన షోరూంను ఓనర్ సురేష్ నరేష్ ఆహ్వానం మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి,కర్రె రాజేష్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. "ప్రస్తుత కాలంలో పెరుగుతున్న పెట్రోల్ ధరల నుండి సామాన్యులకు ఉపశమనం లభించాలంటే ఎలక్ట్రిక్ వాహనాలే సరైన ప్రత్యామ్నాయం. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అన్నోజిగూడ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఈ షోరూంను ఏర్పాటు చేసిన సురేష్ ను అభినందిస్తున్నాను. ఈ వ్యాపారం దిగ్విజయంగా కొనసాగి, వినియోగదారులకు మంచి సేవలు అందించాలని కోరుకుంటు న్నాను," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్, నవదీప్, నాగరాజు, రమేష్ వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# "పేద విద్యార్థులు చదువుకునే కళాశాలలో మెరుగైన విద్యా బోధన చేయాలి: ఎమ్మెల్యే కూనంనేని"



**కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక)**

పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన విద్యాబోధన కొనసాగించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసిన సరస్వతి మాత విగ్రహాన్ని శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జూనియర్ కాలేజీ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో మాట్లాడి రూ.3.86 కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. గతంలో కూడా కళాశాల నూతన భవన సముదాయం కోసం రూ.కోటి రూపాయలు, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విభాగం నుంచి రూ.58 లక్షలు మంజూరు చేయించానన్నారు. ఇక్కడ చదువుకునే పేద విద్యార్థులకు వారికి అర్థమయ్యే పద్ధతిలో లెక్చరర్లు ముందుగానే సిద్ధమై బోధించాలన్నారు. మంచి చదువు ఉంటేనే సమాజంలో గౌరవం, గుర్తింపుతో పాటు విదేశాల్లో చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. అందుకే ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని పిలుపునిచ్చారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కత్తి రమేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, విద్యానగర్ పంచాయతీ సర్పంచ్ శాంతి ప్రియ, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు సంఘం వెంకట పుల్లయ్య, ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి హెచ్.వెంకటేశ్వరరావు, సరస్వతి విగ్రహ దాత సరంజన్ కుమార్ అగ్రవాల్, బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.సీతారాం, కళాశాలలోని అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను, పూర్వ విద్యార్థులను, విగ్రహ ఏర్పాటుకు సహకరించి, ఆర్థిక సాయం అందించిన వారిని ఘనంగా సన్మానించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## రాష్ట్ర మంత్రి ప్రముఖులను మర్యాదపూర్వకముగా కలిసిన జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్



జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక )



జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన మహ్మద్ యునూస్ శనివారం హైదరాబాద్‌లో పలువురు రాష్ట్ర స్థాయి నేతలను ప్రజాప్రతినిధుల ను మర్యాదపూర్వకంగా కలిశారు ముందుగా రాష్ట్ర మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ వారి నివాసం లో కలిసిన చైర్మన్ అనంతరం జహీరా బాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ టీమ్రీస్ చైర్మన్ ఫహీం ఖురేషీ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్‌రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా సిద్ధం ఉజ్వల్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువా లతో ఘనంగా సన్మానించారు. ఇటీవల జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన యునూస్ ని నాయకులు అభినందిస్తూ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రంగా అరుణ్ కుమార్ సీనియర్ నాయకులు పట్లోళ్ళ శ్రీకాంత్‌రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కర్నూల్ డిసిసిబి చైర్మన్ ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డేపల్లి శ్రీనివాసులు, చైర్మన్, మంజుల ధర్మ



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)21/02/26

వడ్డేపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకున్న సందర్భంగా, కర్నూల్ జిల్లా కేంద్రంలోని డిసిసిబి చైర్మన్ ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి గారిని వడ్డేపల్లి శ్రీనివాసులు, చైర్మన్ మంజుల ధర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి చైర్మన్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా వడ్డేపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపి, ఉత్తమ మున్సి పాలిటీగా పేరు తీసుకురావాలని తెలిపారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో ప్రాతినిధ్యం వహిస్తున్న బృందానపురం వాసి.



నడిగూడెం ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక,)

ఈ నెల 24 నుండి 27 వరకు గుజరాత్ రాష్ట్రంలో జరిగే 74 వ జాతీయ స్థాయిలో పురుషుల కబడ్డీ పోటీలలో పాల్గొనేందుకు తెలంగాణ నుండి ప్రాతి నిధ్యం వహిస్తున్న సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం బృందావనపురం గ్రామ క్రీడాకారుడు కాసాని సాయికి మండల కబడ్డీ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ పేరెల్లి కోటి అభినందనలు తెలిపారు.శనివారం నడిగూడెం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగి, నిరుపేద కుటుంబానికి చెందిన క్రీడాకారుడు జాతీయ స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పురుషుల విభాగంలో పాల్గొనడం ఈ ప్రాంత వాసులకు గర్వకారణం అని తెలిపారు. సాయి భవిష్యత్తులో క్రీడారంగంలో ఉన్నత స్థానానికి చేరు కోవాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో క్రీడాలలో పాల్గొనేందుకు క్రీడా కారుల పై ప్రత్యేక దృష్టి సారిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు వీరేందర్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి నామా నరసింహారావు లకు ధన్యవాదాలు తెలిపారు.విలేకురుల సమావేశంలో వారితో పాటు కార్యదర్శి కరుణాకర్ పాల్గొన్నారు.

## "మాతృభాషతోనే మనుగడ" భాషే మన బలం, భాషే మన భవిష్యత్తు

- ఆచార్య మసన చెన్నప్ప
- భాషా నైపుణ్యాలతో అపార ఉపాధి అవకాశాలు ప్రిన్సిపాల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక




ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ప్రిన్సిపాల్, డాక్టర్ కె విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా తెలుగు సహాయాచార్యులు, జల్దా విశ్వనాథ్ కుమార్ సమన్వయం చేశారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ భాషా వైవిధ్య పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగాధ్యక్షులుగా పదవీ విరమణ చేసిన ఆచార్యులు, ఆర్షకవి మసన చెన్నప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాతృభాషతోనే మనుగడ భాషే మన బలం, భాషే మన భవిష్యత్తు అని పేర్కొన్నారు. మాతృభాషే మన సంస్కృతి, మన ఆత్మ, దానితోనే మన గుర్తింపు. భాషతోనే మన ఆలోచనలకి రూపం, మన భావాలకి అర్థం. మాతృభాషను కాపాడుకోవడం అంటే మనుగడను కాపాడుకోవడమే. ప్రిన్సిపాల్, డాక్టర్ కె విజయ్ కుమార్ మాట్లాడుతూ బోధన, పత్రికలు, ప్రసార రంగం, సృజన రంగం, అనువాదం, ప్రచారం, ప్రజా సంబంధాలు, ప్రభుత్వపాలన, వ్యాపార, దౌత్య, పర్యాటక రంగాలలో భాషా నైపుణ్యాలు గల వారికి విస్తృత ఉపాధి అవకాశాలు కలవని పేర్కొన్నారు. నివేదికా రచన, వ్యాసరచన, లేఖా రచన, గీత,కవిత్వ రచన, అంతర్జాల బ్లాగుల రచన చేయగలవారికి అనేక అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ భాషా వైవిధ్యం మన బలం, కానీ మాతృభాష మన మూలమన్నారు. భాష మన వ్యక్తిత్వానికి చిరునామా అనీ, భాష మన సాంస్కృతిక వాహిక అనీ బహుభాషల అధ్యయనంతోనే భవిష్యత్తు అన్నారు.ఆంగ్ల సహ ఆచార్యులు డా.జి.తిరుపతయ్య మాట్లాడుతూ భాష మన అస్తిత్వ పత్రీక అనీ, భాష కోసం జరిపిన ఆత్మగౌరవ పోరాటాలను చరిత్ర మరవదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. సిహెచ్ సత్యనారాయణ, డా.జి. తిరుపతయ్య, పి.విజయ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు, డా. ఆర్ చంద్రసాగర్, డా.పి.వెంకటేశ్వర్లు తదితరులు హాజరవ్వగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉప్పల్ తెలుగు ఉపాధ్యాయులు నీరజ, శైలజ, లక్ష్మారెడ్డి, కృష్ణయ్య, కన్నయ్య గార్లు పాల్గొన్నారు. కుమారి గాత్రిని మాతృభాష గొప్పదనంపై గీతాన్ని ఆలపించడంతో సభారంభం జరిగింది. ప్రతి విద్యార్థి మాతృభాషను గౌరవించి, దానిని దైనందిన జీవితంలో వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## మంచిర్యాలలో గుండె ఆరోగ్యం పై అవగాహన సదస్సు

- జీవనశైలిలో మార్పులతోనే గుండె జబ్బులకు చెక్
- గుండె వైద్య నిపుణులు నక్క శ్రీకాంత్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21,(తెలంగాణ పత్రిక)




మారుతున్న జీవనశైలి కారణంగా గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ బ్రాంచిలో వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా. నక్క శ్రీకాంత్ సూచించారు. శనివారం పట్టణంలోని నార్త్ ఇన్ హోటల్‌లో నిర్వహించిన గుండె ఆరోగ్య అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గుండెకు వచ్చే వివిధ రకాల వ్యాధులు, వాటి లక్షణాలు, నివారణ మార్గాలపై వివరించారు. సరైన ఆహారం, నిత్య వ్యాయామం చేయాలని, పొగత్రాగడం,మద్యం కు దూరంగా ఉండటం, ఒత్తిడిని నియంత్రించడం వంటి జీవనశైలి మార్పులతో గుండెజబ్బులను చాలా వరకు నివారించవచ్చని తెలిపారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతగానో అవసరమ న్నారు. ఇక పై మంచిర్యాల ప్రజల సౌకర్యార్థం మెడిలైఫ్ హాస్పిటల్, మంచిర్యాల లో ప్రతి నెల మొదటి శనివారం, మూడవ శనివారం గుండె సంబంధిత వైద్య సేవలకు అందుబాటులో ఉంటాయన్నారు. యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ బ్రాంచిలో 365 రోజులు 24/7 ఇంటర్వెన్షన్ కార్డియాలజిస్టుల సేవలు అందు బాటులో ఉంటాయని ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.గుండె ఆరోగ్యంపై ఇటువంటి అవగాహన సదస్సులు ప్రజల్లో చైతన్యం తీసుకువస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ అవగాహన కార్యక్రమం లో పిఆర్ఓ అంకం మల్లేష్ పాల్గొన్నారు.

## కెవిఆర్ ను విమర్శించే సత్తా కాంగ్రెస్ నాయకులకు లేదు

- అధికారం ఏ పార్టీకి ఉంటే అందులోకి మారే చరిత్ర ఎవరిది?
- 6 గారంటీల అమలు ఎక్కడ ?

భిక్కనూర్, ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



భిక్కనూర్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం పత్రికా సమావేశంలో నిన్న భిక్కనూర్ కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన పత్రికా సమావేశంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి గారిపై చేసిన వ్యాఖ్యలను బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ మాట్లాడుతూ,ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి గారు గాలివాటంగా గెలిచిన నాయకుడు కాదని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే టికెట్ ఖరారు కాకముందే ప్రజల్లో ఉంటూ, కామారెడ్డి మాస్టర్ ప్లాన్, డ్వాక్రా మహిళల పావలా వడ్డీ సమస్యలు, కుల సంఘాల బలోపేతం, దేవాలయాల అభివృద్ధి వంటి అంశాలపై పోరాడిన వ్యక్తి అని తెలిపారు. పదవుల కోసం లేదా ఆస్తుల కోసం రాజకీయాల్లో పనిచేసే నాయకుడు కాదని వ్యాఖ్యానించారు. ఇటీవలి రెండున్నరేళ్ల కాలంలో కామారెడ్డి జిల్లాలో వీరన్న కళ్యాణం, సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసి చెక్కుల పంపిణీ వంటి కార్యక్రమాలను ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందించినట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ నాయకులు గతంలో ఏ పార్టీల్లో పనిచేసారో ప్రజలకు తెలిసిందేనని మహమ్మద్ షబ్బీర్ అలీ ప్రోత్సాహంతో రాజకీయాల్లో ఎదిగిన విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన 6 గ్యారంటీల మేనిఫెస్టోను గుర్తుచేస్తూ, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, వంటి హామీలను పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు, ముందుగా తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,ఆ తర్వాత ఇతరుల పై విమర్శలు చేయాలని సూచించారు. ఇక పై కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి గారి పేరు తీసి అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్రంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ , ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్,పొన్నాల రంజిత్ కుమార్,జిల్లా కోశాధికారి రమేష్ రెడ్డి, పిట్ల రాజయ్య, పైడి రాజశేఖర్ రెడ్డి,గొల్లపల్లి అనిల్ కుమార్, నరేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి, అరిగే నర్సింలు,మల్లేష్ రెడ్డి, నర్సారెడ్డి, గంగల సురేష్, మల్లారెడ్డి తదితర బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నెలఖరు వరకు తెలంగాణలో పత్తి కొనుగోళ్లు

-మొదటిపేజీ తరువాయి

జాయింట్ సెక్రెటరీ, కేంద్ర జౌళిశాఖకి రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి లేఖ రాశారు. పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మంత్రి తుమ్మల కోరారు. కేంద్ర ప్రభుత్వం, సీసీఐ నిర్ణయంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. అయితే పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవతో కూడా పత్తి రైతులకు ఊరట లభించింది. సీసీఐ సంస్థ పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు ప్రకటించడంతో రైతులు ఆందోళన చెందారు. ఈ క్రమంలో సమస్యను ఎంపీ వంశీ దృష్టికి తీసుకెళ్లారు రైతులు. వెంటనే స్పందించిన ఎంపీ వంశీ.. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా( సీసీఐ)తో మాట్లాడి ప్రొక్యూర్మెంట్ గడువును పొడిగించాలని కోరారు. రైతులకు సంబంధించిన పత్తి పంట ఇంకా పూర్తి దశలోకి చేరుకోలేదని.. ఇంకా పత్తి తీసే దశ ఉందని సీసీఐ దృష్టికి తీసుకెళ్లారు. పత్తి కొనుగోళ్ల ప్రక్రియను మరికొన్ని రోజులు కొనసాగించాలని ఆయన కోరారు. ఎంపీ వంశీ లేఖకు స్పందించిన సీసీఐ సంస్థ మరో 7 రోజులు పత్తి కొనుగోళ్లు చేసుకోడానికి వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అవకాశాన్ని నియోజకవర్గ రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ ఎంపీ వంశీ కోరారు. ఎంపీ వంశీ కృష్ణ చేసిన కృషికి హర్షం వ్యక్తం చేశారు స్థానిక రైతులు.

## మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతి

-మొదటిపేజీ తరువాయి

జాతీయ ఆర్థిక సాక్షరత సదస్సులో మహిళా సాధికారతలో తెలంగాణ సాధించిన ఆర్థిక ప్రగతిని ఆవిష్కరించారు. 46.68 లక్షల మంది మహిళలు 4.37 లక్షల స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదుగుతున్నారని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సా ధికారతకు పెద్దపీట వేస్తోందని చెప్పారు. గడిచిన రెండేండ్లలో మహిళా సంఘాలకు రూ.35.435కోట్ల బ్యాంకింగ్ రుణాల మంజూరు చేశామన్నారు. ఇందిరా మహిళా శక్తితో 2.05 లక్షల సూక్ష్మ వ్యాపారాలను మహిళా సంఘాలు స్థాపించాయని చెప్పారు. సమ్మక్క, సారలమ్మ జాతరలో ప్రభుత్వ ప్రోత్సాహంతో మహిళా సంఘాలకు రూ.3.5కోట్లు లాభాలు వచ్చాయన్నారు. వారికి స్థిరమైన ఆదాయం కల్పించేందుకు ఆర్టీసీ అదదె బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ ఎలాంట్లు మహిళా సంఘాలతో ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. జీడీపీలో మన దేశ మహిళల భాగస్వా మ్యం 18 శాతమే నమోదైందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే అభివృద్ధి చెందిన దేశాల్లో ఇది 40 శాతంగా ఉందన్నారు. మంత్రి సీతక్క ప్రసంగాన్ని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశంసించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత కరువు





**- సీసీ రోడ్ల నిర్మాణం జరిగే సమయం లో కనిపించని అధికారుల**

**- రోడ్డు మధ్యలో స్తంభం వచ్చిన చూసి చూడనట్లుగా పరిమిషన్ ఇచ్చిన పంచాయతీరాజ్ ఏ ఈ**

**- రోడ్డు మధ్యలో కరెంటు స్తంభం ప్రమాదాలు జరిగే అవకాశం పట్టించుకోని అధికారులు**

**మాడుగులపల్లి/నల్గొండ/ఫిబ్రవరి 21:(తెలంగాణ పత్రిక):-**

మాడుగులపల్లి మండలం చెరువుపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇటీవల మంజూరైన రహదారుల నిర్మాణంలో నాణ్యత కు తిలోదకాలిస్తూ ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. నివాస గృహాల మధ్యలో జన సంచారం తిరిగే మట్టి రోడ్లుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. ఆ తర్వాత ఇతర రహదారులపై దృష్టి సారించాల్సి ఉంటుంది. కానీ ప్రస్తుతం కొందరు నాయకులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు కొన్ని గ్రామాలలో మట్టి రోడ్లు గాలికి వదిలేసి వారి ఇష్టానుసారంగా స్మశాన వాటిక పేరుతో తమ వ్యాపార క్షేత్రాలకు వెళ్లే మార్గాలలో సిసి రోడ్లను నిర్మించుకుంటున్నట్లు ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొందరు కాంట్రాక్టర్లు నిబంధనలను ఉల్లంఘిస్తూ గ్రామ పంచాయతీ చెందిన ట్రాక్టర్ ట్యాంకర్లను వారి కాంట్రాక్టు పనులకు ఉపయోగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. రోడ్డు కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటించకుండా ఇష్టానుసారంగా సిసి రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలుస్తుంది. నాణ్యతలో తమకు పనిలేదని రోడ్లు వేశామా కమిషన్ వచ్చాయా అన్న చందంగా తయారయింది పరిస్థితి. కొందరు కాంట్రాక్టర్ల వ్యవహారం శైలి నిర్మాణంలో నాసిరకమైన ఇసుక డస్ట్ వాడకంతో పాటు ఇసుక శాతం కంటే కంకర పౌడర్ డస్ట్ ఎక్కువగా వాడటం తక్కువ గ్రేడ్ సిమెంట్ వినియోగిస్తూ ఒక్క లోడ్ కి సుమారు 10 కట్టలు సిమెంట్ ఉపయోగించే బదులు 6లేదా 7బస్తాలు వినియోగిస్తున్నట్లు నాణ్యత విస్మరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినట్లు ప్రజలు విమర్శిస్తున్నారు. నాసిరకం పనులు చేయడం వల్ల మూన్నాళ్ళకే పగుళ్లు ఏర్పడటం డస్ట్ వినియోగం మూలంగా రోడ్‌లో నాణ్యత దెబ్బతిని కొంతకాలానికే కంకర తేలిపోవడం జరుగుతుంది అని గ్రామ ప్రజలు వాపోతున్నారు. రోడ్డు మధ్యలో కరెంటు స్తంభం వచ్చిన పట్టించుకోకుండా అధికారులు కాంట్రాక్టర్కు పర్మిషన్ ఇవ్వడంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రోడ్డు నిర్మాణం చేపట్టాలంటే ముందుగా సంబంధించిన గ్రామపంచాయతీ తీర్మానం పంచాయతీరాజ్ శాఖ ఏఈ అ ప్రదేశాన్ని పరిశీలించి పనులకు సంబంధించిన ఎస్టిమేట్ చేయడం ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి కూలీలు ముగ్గురితో వర్క్ చేయించి మాస్టర్ వేయడం ఇవన్నీ చేసినా అనంతరం ఏ ఈ అనుమతి ఇచ్చినాక పనులు ప్రారంభమవుతాయి. పనులు జరిగే ప్రాంతంలో ఏఈ స్థాయి అధికారి లేదా వర్క్ ఇన్స్పెక్టర్ తప్పకుండా ఉండాలి ప్రస్తుతం ఇటువంటి పరిస్థితి ఎక్కడ కనిపించడం లేదు. కాంట్రాక్టర్లు సాయంత్రం పూట రోడ్లు వేయడంతో అధికారులు ఎవరు కూడా అక్కడ ఉండటం లేదు. కేవలం పర్సంటేజీ పైనే దృష్టి సారించి నాణ్యతను పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్లు వేసిన రోడ్లను క్వాలిటీ చెకింగ్ చేయకముందే రోడ్లు నిర్మాణాలు చేపడుతున్నారు అని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# తాను మౌనంగా ఉంటే నవాబ్ అనుకుంటున్నావేమో

**- బెదిరింపులకు భయపడేది లేదు**

**- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి**

**కామారెడ్డి ,ఫిబ్రవరి 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

ఖాదీ అంటే కలెక్షన్లు కాదు సర్వీస్ అనే దిశగా నేను పని చేస్తున్న నేను లెటర్లు రాస్తే వచ్చిన నిధులను తానే తెచ్చామని చెప్పుకుంటూ ఇంచార్జీ మంత్రిని తీసుకువచ్చి ప్రభుత్వ సమాధాలుషబ్బీర్ అలీ ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. అని కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణ రెడ్డి అన్నారు. చర్చల సందర్భంగా కామారెడ్డిలో ఐటెన్షన్ మొదలైందిన శనివారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రమణారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత రెండు ఏళ్లుగా కామారెడ్డి నియోజకవర్గంలో నేను ఏమి మాట్లాడకుండా ఉంటే ఈ నియోజకవర్గానికి నవాబులాగ షబ్బీర్ అలీ చెలాయిస్తున్నారు. ఎదుటి వాళ్ళు బూతులు మాట్లాడే స్థాయికి నీ ప్రవర్తన మారింది. ప్రభుత్వ కళాశాలకు చెందిన భూములను లీస్ కు ఇవ్వడం ద్వారా ప్రభుత్వ కళాశాలకు ఆ స్థలాల కిరాయిలు వస్తున్నాయి. కళాశాల భూములకు సంబంధించి ఓ కాంగ్రెస్ నాయకుడు చేసిన విమర్శలకు అతన్ని ప్రభుత్వ కళాశాల వద్దకు చర్చకు రమ్మంటే కాంగ్రెస్ నాయకులు వందల సంఖ్యలో వచ్చి నా క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు దాడికి యత్నించారు. నేను చేసిన సవాల్ కు ఉదయం ప్రభుత్వ కళాశాల వద్దకు వద్దామంటే కామారెడ్డి శాంతి భద్రతల దృష్ట నన్ను బయటకి రావద్దంటే వారికి సహకరించి నేను బయటకు రాలేదు. గతంలో ఎన్నిసార్లు పోటీ చేసినా, ఎక్కడ పోటీ ఓటమిపాలైన షబ్బీర్ అలీ అవినీతి బాగోతం గురించి ముఖ్యమంతి రేవంత్ రెడ్డి కి చెప్పడం జరిగింది. ఇప్పటి వరకు కామారెడ్డిలో ఏది జరిగిన భరించా ఇక నుండి భరించే ప్రసక్తే లేదు. ప్రభుత్వ కళాశాల ఆస్తుల విషయంలో నేను ఏమైనా అవినీతి చేసినట్టు డాక్యుమెట్స్ ప్రూఫ్స్ తో నిరూపిస్తే జిల్లా కలెక్టర్ ఉండి శాసన సభ స్పీకర్ సలహాతో నేను నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏర్పడ్డ తెలంగాణ



యూనివర్సిటీని కామారెడ్డి ప్రభుత్వ కళాశాల స్థలంలో ఏర్పాటు చేయాలని నేను మా నాన్నతో అప్పటి ముఖ్యమంతి రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడినా అప్పుడు ఈ షబ్బీర్ అలీ మంత్రి హోదాలో ఉండి కూడా కామారెడ్డికి ఏమి చేయని వ్యక్తి. నేను తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా. వచ్చే సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తా మీరు అసలైన నాయకులైతే ఆ రోజు వచ్చి నా తప్పు నిరూపించి మోగోళ్ళు అనిపించుకోండి. మా కుటుంబంపై వచ్చిన ఆరోపణల విషయంలో నా నిజాయితీ నిరూపించుకునేదాక ఊరుకునే ప్రసక్తే లేదు. సినిమా ఇప్పుడే మొదలైంది ట్రైలర్ మాత్రమే వదిలాము. కార్యకర్తలను ఎవరిని రావొద్దంటేనే ఇలా ఉంది. కార్యకర్తలు అందరినీ పిలుపునిస్తే ఏ స్థాయిలో ఉంటుందో తెలుసా రేపటి నుంచి గ్రామాలలో తిరుగుతా ఎవరొస్తారు రండి, నాతో వచ్చేవారు వస్తారు. నేను ఏ తప్పు చేయలేదు. మున్సిపాలిటీలో తప్పు జరగకుండా చూస్తానని చెప్పాను అంతే కాంగ్రెస్ టిఆర్ఎస్ కలిసి మున్సిపాలిటీ కైవసం చేసుకున్నాయి. తప్పు జరగకుండా చూస్తానన్నందుకే అక్కస్సుతో నాపై ఈరోజు దాడికి దిగారూ అని ఆయన వివరించారు.

# కాషాయపు విజయంతో కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ స్టార్ట్

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతి కుమార్**

**కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి21(తెలంగాణ పత్రిక)**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ప్రప్రదంగా కరీంనగర్ గడ్డపై తొలిసారిగా మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవడం శుభ పరిణామని , కరీంనగర్ గడ్డ నుండే రాష్ట్ర చరిత్రను మార్పుచేసే అనేక ఘటనలు జరిగాయని, కరీంనగర్ సెంటిమెంట్ ను ఎంతోమంది బలంగా విశ్వసిస్తారని, సెంటిమెంట్ గుబులు అన్ని పార్టీలకు మొదలైందని, చరిత్ర తిరగరాసే విధంగా బల్దియా పై కాషాయ జెండా ఎగరవేసిన బీజేపీ ఇక తిరుగు లేదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతి కుమార్ అన్నారు. శనివారం రోజున కరీంనగర్లోని సాయి మహాలక్ష్మి గార్డెన్స్‌లో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కరీంనగర్ జిల్లా కార్యశాల ప్రోగ్రాం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన పట్ల తీవ్ర ప్రజా వ్యతిరేకత మొదలైందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని, భవిష్యత్తు అంతా బిజెపి దేనన్నారు.. ఉచితాలు, హామీలు, ఆరు గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ గారడి చేసి ప్రజలను తీవ్రంగా మోసం చేసిందన్నారు. రెండున్నర ఏళ్లలో కాంగ్రెస్ పూర్తిగా ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని మరిచి సీఎం కూర్చిని కాపాడుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారన్నారు. వచ్చేనెల జరగబోయే ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యక్తి నిర్మాణం ద్వారా సంస్థ నిర్మాణం, సంస్థ నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం అని చాటి చెప్పిన పార్టీ సిద్ధాంత కర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చూపెట్టిన మార్గంలో పార్టీ శ్రేణులు అందరూ నడవాలన్నారు. శిక్షణలో అనేక విషయాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రశిక్షణ ప్రోగ్రాంకు సంబంధించి పార్టీ శ్రేణులకు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు నిర్మలారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, పార్లమెంటు కన్వీనర్, కార్పొరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్ , ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ లతో పాటు వివిధ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ కప్ 2026 ప్రారంభోత్సవానికి కలెక్టర్‌కు ఆహ్వానం.



**పినపాక నియోజకవర్గ ప్రతినిధి,తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 21.**

జర్నలిస్ట్ కప్ 2026 ను పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25వ తేదీ నుండి ఎల్చిరెడ్డిపల్లి క్రికెట్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ప్రాంతీయ జర్నలిస్టుల ఐక్యతను, క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని క్రీడాభిమానులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ బృహస్పతి, సీనియర్ జర్నలిస్టులు భరత్, బూర శంకర్, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



**మెదక్ జిల్లా.చిన్న శంకరంపేట ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక)**

చిన్నశంకరంపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఖాజాపూర్ సర్పంచ్ బాలస్వామి, ఉప్ప సర్పంచ్ పెద్ద అక్బర్ ఖాజాపూర్ తండా సర్పంచ్ ప్రియనాయక్ తో పాటు ఖాజాపూర్. కాజాపూర్ తండా గ్రామానికి చెందిన సుమారు 80 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, చిన్న శంకరంపేట మండల నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షించి తాము కాంగ్రెస్ పార్టీలో చేరామని మన్నే బాలస్వామి, తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి పోతరాజు రమణ, యాదవరావు, పెద్ద అక్బర్, మాజీ ఎంపీటీసీ పోచయ్య, ప్రభాకర్, తీగుళ్ల బిక్షపతి, సిద్దా గౌడ్, రాజశేఖర్, యాదగిరి, గ్రామ అధ్యక్షుడు నర్సింలు, పోచయ్య, ఉన్నారు. తాండ ఉప సర్పంచ్ నరేష్ పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీ

**- ప్రణాళిక బద్దంగా కొనసాగించాలి**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**






**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 21 ఫిబ్రవరి**

జిల్లాలో జరిగే పదవ తరగతి పరీక్షలు పకడ్బందీ ప్రణాళికతో నిర్వహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించే చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ అధికారులకు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ..స్టోరేజ్ పాయింట్ నుండి పరీక్ష కేంద్రానికి ప్రశ్న పత్రాలు తీసుకుపోయే సమయంలో జాగ్రత్తలు వహించి పరీక్ష కేంద్రానికి చేరవేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణ సమయంలో ప్రతి విద్యార్థిని తనిఖీ నిర్వహించిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి పంపించాలని తెలిపారు. ప్రతి పరీక్ష పరీక్షకు సమయం ఎక్కువగా ఉన్నందున మరుసటి రోజు వచ్చే పరీక్షకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సంసిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, పరీక్షల విభాగం అధికారి కరుణాకర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజిరెడ్డి, మండల విద్యాధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే రాఘవ**



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 21

అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు అమరచింత జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు అసంపూర్ణంగా ఉన్న డైనింగ్ హాల్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో తేవాలని ప్రభుత్వానికి ఆయన కోరారు నాణ్యతలో లోపాలుంటే సహించలేమని విద్యార్థుల అసౌకర్యాల కోసం అహర్నిశలు పోరాడుతామని ఆయన హెచ్చరించారు.

## ఆర్కే బ్రాండ్ పేరుతో ఫేక్ బ్రేడ్ తయారీ

**- నిందితుడు అరెస్ట్**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21,(తెలంగాణ పత్రిక)

మంచిర్యాల పట్టణంలో గత నెల 25న పాత మంచిర్యాల లోని పిఎస్ బేకరీ లో నిజామాబాద్ కు చెందిన కిరణ్ గౌడ్ అనే వ్యక్తి ఆర్కే క్వాలిటీ బెస్ట్ క్వాలిటీ అనే బ్రాండ్ పేరుతో తన సొంతంగా తయారు చేసిన బేకరీ పదార్థములు మరియు బ్రెడ్ పదార్థములు విక్రయించడం జరుగుతుందని, మంచిర్యాల కు చెందిన మెట్పల్లి కిషన్ రావు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీనిపై పట్టణ ఎస్సై తిరుపతి విచారణ చేపట్టి శనివారం ఆర్కే బ్రేడ్ పేరుతో ఫెక్ బ్రేడ్ విక్రయిస్తున్న కిరణ్ అనే వ్యక్తిని శనివారం అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.


## గణిత ఉపాధ్యాయుడు సెలవులో ఉన్నారు

**- ఇంకో ఉపాధ్యాయుడిని పంపించండి**

**- జిల్లా విద్యాధికారికి బద్దిపడగ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల వినతి**



నంగునూరు, ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక):



గణిత ఉపాధ్యాయుడు సెలవు పెట్టడం వల్ల తమ పిల్లలకు గణిత బోదించే వారు కరువయ్యారని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. వెంటనే జిల్లా విద్యాధికారి స్పందించి మరో గణిత ఉపాధ్యాయుడిని తాత్కాలికంగా ఏర్పాటు చేయాలని కోరారు. మేరకు వారు జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ బద్దిపడగ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు సెలవు పేరుతో కొన్ని రోజులుగా పాఠశాలకు రావడం లేదని చెప్పారు. ఫలితంగా పదవ తరగతి విద్యార్థులకు గణిత బోధన సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉన్నతాధి కారులు స్పందించి తాత్కాలికంగా గణితం ఉపాధ్యాయుడిని నియమించి తమ పిల్లలకు న్యాయం చేయాలని కోరారు.

## బాల్య వివాహాలు నిర్మూలన పై ప్రతి ఒక్కరు నడుం బిగించాలని





మెదక్ జిల్లా చిన్న శంకరంపేట ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక)

మెదక్ జిల్లా విజన్ ఎన్జీవో డైరెక్టర్ కైలాస్ అన్నారు.చిన్నశంకరంపేట చందంపేట గ్రామంలో సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల సంక్షేమ రక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ చైర్మన్ గా సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్, కన్వీనర్లుగా అంగన్వాడీ టీచర్లు జ్యోతి, స్వప్న, భవాని, కమిటీ సభ్యులుగా ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఏర్పాటు చేయడం జరిగింది. మెదక్ జిల్లా విజన్ ఎన్జీవో డైరెక్టర్ కైలాస్, చిన్నశంకరంపేట ఎస్సై నారాయణ లు మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణ కోసం ప్రతి ఒక్కరు నడుంబించాలని, మహిళా సంఘాలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బాల్య వివాహాలు నివారణ కొరకై ప్రచార రథంతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో SI నారాయణ, సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ నర్సింహులు, వార్డు సభ్యులు భూపాల్, రామకృష్ణ , స్వామి, లావణ్య,పాలకవర్గం సభ్యులు అంగనాడి సూపర్వైజర్ అంజమ్మ సెక్రటరీ పద్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు వేణుగోపాల్, మహిళా సంఘాల నాయకురాలు, ఆశ వర్కర్లు, ఎన్జీవో ప్రతినిధి యాదగిరి, ఉన్నారు.

## గ్రామ ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట

**- సిద్దన్నపేటలో ఉచిత వైద్య శిబిరం**

**- వంగ రాజేశ్వర్ రెడ్డి**

నంగునూరు, ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక):



గ్రామీణ ప్రాంత నిరుపేద ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి కోరారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేటలో శనివారం శ్రీ మోక్ష ఎండోక్రైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో చక్కెర వ్యాధి, థైరాయిడ్, హార్మోన్ల సమస్యలపై ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వంగ రాజేశ్వర్ రెడ్డి హాజరై వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సర్పంచి సంగు పురేందర్ గత పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి తనకు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. నీటి సమస్యను కూడా సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. "ఆరోగ్యమే మహా భాగ్యమని, గ్రామస్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎవరైనా నిరుపేదలు వైద్య చికిత్సకు ఇబ్బంది పడితే తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సంగు పురేందర్, ఉప సర్పంచి చిలుకల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివి బంగారు భవిష్యత్తును నిర్మించుకోండి

**- మిషన్ 10వ తరగతి**

**- "చదువుకో తెలంగాణ-బాగా చదవండి"**

**- గోడ పత్రికను ఆవిష్కరించిన వంగ రాజేశ్వర్ రెడ్డి.....**

నంగునూరు, ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక)



విద్య సమాజాభివృద్ధికి పునాది వంటిదని, ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం ద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి కోరారు. రాష్ట్రంలోని పదో తరగతి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించి, మెరుగైన ఫలితాల కోసం శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు నిర్వహిస్తున్న "మిషన్ 10వ తరగతి" గోడ పత్రికను వంగ రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు. ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభలో రాష్ట్ర జాతీయ స్థాయిల్లో రాణించాలని సూచించారు. శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి అవకాశం కల్పిస్తున్నారని వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో "మిషన్ 10వ తరగతి" కార్యక్రమం కింద రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.5 లక్షలు, రెండవ స్థానంలో నిలిచిన వారికి రూ.3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు, 119 నియోజకవర్గాల్లో ప్రతి టాపర్‌కు రూ.1 లక్ష, 612 మండలాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రతి విద్యార్థికి రూ.10 వేల నగదు బహుమతులు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ అందిస్తుందని వెల్లడించారు. విద్యార్థుల్లో పోటీ భావన పెంపొందించి, ఉన్నత లక్ష్యాల వైపు దారితీసే ఈ కార్యక్రమం విద్యా రంగంలో ఒక సానుకూల మార్పుకు దోహదం చేస్తుందని వంగ రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.


## విద్యార్థి జీవితంలో ప్రాథమిక దశ చాలా కీలకం

నంగునూరు, ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక):



విద్యార్థులు చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థాయికి చేరేలా కృషి చేయాలని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామ సర్పంచ్ ఇంగె నరేశ్ విద్యార్థులకు సూచించారు. స్థానిక గట్లమల్యాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాడ వీరారెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించినన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన హాజరై విద్యార్థుల చదువుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థి జీవితంలో బాల్య దశ చాలా కీలకమైనదని చెప్పారు. ఈ దశలో విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంపొందించుకునేలా ఉపాధ్యాయుల కృషి చేయాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరపున కృషి చేస్తానని చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు శాడ వీరారెడ్డి మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తల్లిదండ్రులకు చెప్పారు. విద్యార్థులు ఎక్కువగా మొబైల్ ఫోను, టీవీ చూడకుండా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని తల్లిదండ్రులను సూచించారు. ప్రతి విద్యార్థి భాష, గణిత సామర్థ్యాలను పెంచుకునేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ప్రాథమిక పాఠశాల గట్లమల్యాల ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మేరుగు వెంకటి, గడీల శ్రీకాంత్, వై.ఎస్.ఎన్.అన్నపూర్ణ , ఎనగందుల లావణ్య , వనజ, వైష్ణవి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రశాంత్ కుమార్ వివాహ వేడుక





- ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి,తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమండ్ల తిరుపతిరెడ్డి

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

తొర్రూరు పట్టణంలోని కళ్యాణ లక్ష్మి గార్డెన్‌లో శనివారం జరిగిన ధర్మారపు ప్రశాంత్ కుమార్ వివాహ వేడుక నిర్వహించారు. చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు ఉప్పలయ్యధనమ్మ దంపతుల కనిష్ట పుత్రుడు ప్రశాంత్ కుమార్ వివాహానికి బంధుమిత్రులు, ఆత్మీయులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం ఆనందం, ఐక్యత, పరస్పర గౌరవంతో నిండిపోవాలని ఆకాంక్షించారు. కుటుంబ వ్యవస్థ సమాజానికి మూలస్తంభమని, పరస్పర విశ్వాసం, విలువలు, అనుబంధాలే కుటుంబాలను బలంగా నిలబెడతాయని పేర్కొన్నారు. వధూవరుల తల్లిదండ్రులను అభినందిస్తూ, వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు, అభివృద్ధి కలగాలని కోరుకున్నారు.

**వివాహ వేడుకలో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్**

చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు ఉప్పలయ్యధనమ్మ దంపతుల కనిష్ట పుత్రుడు ప్రశాంత్ కుమార్ వివాహానికి తోరూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమండ్ల తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మీ వివాహం కొన్ని కుటుంబాలకు ఆదర్శంగా నిలిచేలా జీవితం కొనసాగించాలని,మీరు ఎల్లప్పుడూ ఆనందంతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో పది కాలాలపాటు చల్లగా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతుల గుర్తించడమే ప్రభుత్వ లక్ష్యం





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక):

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించే భాగంగా క్రీడా పోటీలను నిర్వహించి, ప్రతిభావంతులను గుర్తింపు జరిగే విధంగా చీఫ్ మినిస్టర్ కప్ 2025 రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు సిద్దిపేట జిల్లా రంగనాయక సాగర్ ప్రాజెక్టు పై జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి జంగపల్లి వెంకట నరసయ్యలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్పు పేరిట గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను గుర్తించడానికి, ప్రతిభా గల క్రీడా కారులకు ప్రోత్సాహకాలుగా అందజేస్తున్నట్లు వారు చెప్పారు.. ప్రతిభ ను గుర్తించి శిక్షణ ఇవ్వడానికి శిక్షకుల నియామకం చేపడుతున్నట్లు తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక ఎదుగుదలకు ఉపయోగపడుతుంది అని చెప్పారు. పల్లెల నుంచి ప్రపంచ స్థాయి వరకు ఆటలనే నినాదం మేరకు ఈ పోటీలను గ్రామస్థాయి నుండి నిర్వహించి ప్రతిభావంతులు పంపుతామన్నారు. విద్యార్థులు యువకులు పెట్టే అవకాశాన్ని ఉపయోగించుకొని తన ప్రతిభను చాటి ఒలంపిక్ స్థాయిలో ఎదగాలని కోరారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి సుమారు 400మంది విద్యార్థులు యువకులు పాల్గొన్నారు మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ క్రీడలు రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సైకిల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస్, కోశాధికారి చింతకింది శ్రీనివాస్, జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ సౌందర్య, ఖేలో ఇండియా కోచ్ సంజీవ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ మంగారెడ్డి, సిద్దిపేట్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చిన్నకోడూర్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్ర మోహన్, చంద్లాపూర్ సర్పంచ్ శేఖర్, మాజీఎఫ్ సెక్రటరీ పాతూరి సుజాత, రామేశ్వర్ రెడ్డి, మాలతి, సువర్ణ లత, ఉప్పలయ్య, సిద్దిపేట జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కోచులు సైక్లిస్టులు తదితరులు పాల్గొన్నారు. సైక్లింగ్ టెక్నికల్ టీం గా దత్తాత్రేయ, విజయ్ కాంత్ రావు, విజయభాస్కర్, అల్లాడి కృష్ణ, ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకునివారి నివాసంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీరంగూడలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు వేదమంత్రాల మధ్య ఆమెను శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు అందించారు. భక్తి భావంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమెకు ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని అర్చకులు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం దేవాలయ ప్రతినిధులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వార్డుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి నూకల వేణుగోపాల్ రెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 21:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణ అభివృద్ధిలో కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించాలని ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా పని చేయాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. నేడు మిర్యాలగూడ పట్టణంలోని 29వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన షేక్ జావిద్ మరియు 43వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన షేక్ అయూబ్ షబానా బేగం ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి, వారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా అందరినీ కలుపుకుని సమన్వయంతో ముందుకు సాగాలి. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మిర్యాలగూడ పట్టణానికి మంచి పేరు తీసుకురావాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పాల్గొని నూతన కౌన్సిలర్లకు తమ మద్దతును ప్రకటించారు. పదవీ బాధ్యతలు చేపట్టిన జావిద్ మరియు అయూబ్ మాట్లాడుతూ తమ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## పేద కుటుంబానికి హరీశ్ ఆర్థిక సాయం



నంగునూరు, ఫిబ్రవరి21(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల పేటకు చెందిన మాల మంగళి మల్లేశం అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. స్థానిక నాయకులు మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్ళారు. ఆ కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని స్థానిక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి.కమాల్ షరీఫ్, కోనేటి సత్యం, ఎలా రాజేంద్ర, రంగు రాజు గౌడ్, పరమాండ్ల మల్లేశం, జాజాలచందు,జాజాలకనకరాజు,నీల నాగయ్య,కాటం లక్ష్మయ్య, గోవిందారం మల్లేశం, గోవిందారం బాలరాజు, కాటం వంశీ, మేడోజు మహేశ్ మాల మంగళి హరి, పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దలింగాపురంలో రైతుల నిరవధిక దీక్ష 12వ రోజుకు

- కాల్వ పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్డ రోడ్డుపైనే వంటవరపు కార్యక్రమం



ఇల్లంతకుంట ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపురం గ్రామంలో కాల్వ పనులు పూర్తి చేయాలనే డిమాండ్‌తో రైతులు చేపట్టిన నిరవధిక దీక్ష 12వ రోజుకు చేరుకుంది.రామన్నపల్లి, గ్రామాల నుంచి శనివారం రైతులు పాదయాత్రగా వచ్చి దీక్షకు సంఘీభావం తెలిపారు. సుమారు 200 మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆందోళనలో భాగంగా రైతులు రోడ్డుపైనే వంటవరపు కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుపైనే కూర్చొని భోజనం చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.గత సంవత్సరం ఇదే సమస్య పై 19 రోజుల పాటు నిరవధిక దీక్ష నిర్వహించామని రైతులు తెలిపారు. ఆ సమయంలో కవ్వంపల్లి సత్యనారాయణ ఆరు నెలల్లో కాల్వ పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడంతో మళ్లీ ఆందోళన చేపట్టాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాల్వ పనులు పూర్తిచేసి రైతులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయం రైతుల జీవనాధారం అని, సమస్య పరిష్కారం కానంతవరకు దీక్ష కొనసాగుతుందని స్పష్టం చేశారు,ఈ కార్యక్రమంలో ఆత్మకూరు అనిల్, రామన్నపల్లి సర్పంచ్ ఎల్లవేణి రమేష్, పెద్ద లింగాపురం ఉపసర్పంచ్ గణపురం శ్రీనివాస్, రామన్నపల్లి ఉపసర్పంచ్ కరికె నవీన్ కుమార్, మెడుదుల ఎల్లాస్, పయ్యావుల బాలయ్య, కమటం రవి, పయ్యావుల రాజమణి, అక్కి రాజవ్వ తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి



తెలంగాణ పత్రిక రైకోడ్ మండల్ : ఫిబ్రవరి21

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరుగుతుందని నిదర్శంగా చాలా రోజుల నుంచి రోడ్డు మార్గం సరిగా లేనందువలన ప్రయాణికులకు అంతరాయం ఏర్పడు తుందని పాడైన హుల్గెర రోడ్డుకు మరమ్మత్తులు చేయడం జరుగు తుంది. అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని హులిగెర గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైపల్లి నగేష్ తన మాటలను తెలంగాణ పత్రికకు తెలియపరచడం జరిగింది.

## విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు వాటర్ బాటిల్ పంపిణీ



వెల్దుర్తి మండల ప్రతినిధి,ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక):

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు మాటిమాటికి గ్లాసులతో నీటిని తాగడం గమనించిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలు కే వరలక్ష్మి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఇదే పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కే వరలక్ష్మి 98 మంది విద్యార్థులకు 8 వేల రూపాయల విలువగల వాటర్ బాటిలను విద్యార్థిని విద్యార్థులకు శనివారం అందజేయడం జరిగిందని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య తెలిపారు. విద్యార్థుల పై మమకారంతో వాటర్ బాటిల్ అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సృజన రీనా రాయ్ దివ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు సమాన హక్కులు కల్పించాలి అంగన్వాడి సూపర్వైజర్ అంజమ్మ



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక)

చిన్నశంకరంపేట. మండలం చందంపేట లో శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భేటీ బ్రహ్మోత్సవం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఆడపిల్ల పుడితే పండగ జరుపుకోవాలని ఆడపిల్లలకు సమాన హక్కులు కల్పించాలనేది ఈ భేటీ బ్రహ్మోత్సవం కార్యక్రమమని ఆమె అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ నర్సింలు,అంగన్వాడి టీచర్లు, స్వప్న, భవాని జ్యోతి, పంచాయతీ కార్యదర్శి పద్మ,పిల్లల తల్లులు ఉన్నారు.

## మామిడాలపల్లి శ్రీకృష్ణ యూత్ ప్రెసిడెంట్‌గా అమ్ముల రంజిత్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక..



వీణవంక ప్రతి నిధి, ఫిబ్రవరి 21(తెలంగాణ పత్రిక ).

వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో శనివారం శ్రీకృష్ణ యూత్ క్లబ్ సభ్యుల ఎన్నిక జరిగింది. అధ్యక్షునిగా అమ్ముల రంజిత్ యాదవ్ , ఉపాధ్యక్షులుగా బండ శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఎనగంటి కుమార్, కోశాధికారిగా ఎనగంటి అనిల్, సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎనగంటి అనిల్, సలహాదారుగా బండరాజు, కార్యదర్శిగా గుంపుల రాజులను, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ సభ్యుల సహకారంతో మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి తన వంతుగా సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

## దమ్మాలపాటి శ్రీనివాస్ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎంపీ నామ



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఏపీ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కుమార్తె మానస వివాహ వేడుక శనివారం నాడు హైదరాబాద్‌లోని హైటెక్స్ నందు ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, న్యాయవాదులు, రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. నామ వెంట హైకోర్ట్ సీనియర్ న్యాయవాదులు బత్తుల గీత, గారపాటి సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

నల్లబెల్లి ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక



నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై రిబ్బన కట్టింగ్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమీన్పూర్‌లో ఎస్ఓటీ పోలీసుల సంయుక్త దాడి





**- 2.7 కిలోల ఓపియం స్వాధీనం ముగ్గురు అరెస్ట్**

ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ పోలీసులతో కలిసి ఎస్ఓటీ పోలీసులు నిర్వహించిన సంయుక్త దాడిలో రాజస్థాన్ నుంచి ఓపియం తెచ్చి విక్రయిస్తున్న ముఠాను బయటపెట్టారు. ఈ వ్యవహారంలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని, మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్‌కు చెందిన హేతారాం అమీన్పూర్‌లో టైల్స్ దుకాణం నిర్వహిస్తూ రాజస్థాన్ నుంచి ఓపియం కొనుగోలు చేసి ఇక్కడికి తరలించి విక్రయించేవాడు. 300 గ్రాముల ఓపియాన్ని రూ.50 వేల చొప్పున విక్రయిస్తున్నట్టు గుర్తించారు. హేతారాం వద్ద నుంచి ఓపియం కొనుగోలు చేసి విక్రయిస్తున్న వారిలో కద్తాల్‌లో నివసిస్తున్న రాజస్థాన్‌కు చెందిన బాగ్దారాం, అమీన్పూర్ ఓడీఎఫ్ కాలనీకి చెందిన సుభాష్ ఉన్నారు. ఇదే తరహాలో మరో వ్యక్తి కూడా ఈ దందాలో పాల్గొన్నట్లు సమాచారం. పక్కా సమాచారం మేరకు దాడి నిర్వహించిన పోలీసులు హేతారాం, బాగ్దారాం, సుభాష్‌లను అరెస్ట్ చేయగా మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. అరెస్టైన వారి వద్ద నుంచి 2.7 కిలోల ఓపియం రెండు మొబైల్ ఫోన్లు రూ.50,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# దాత్తాత్రేయ షష్ఠమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత

సదాశివపేట,ఫిబ్రవరి 21, (తెలంగాణ పత్రిక )



సదాశివపేట పట్టణంలోని శ్రీ మాణిక్ ప్రభు ఆలయ ప్రాంగణంలో నెలకొల్పబడిన శ్రీ గురుదత్తాత్రేయ స్వామి వారి షష్ఠమ వార్షికోత్సవానికి 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత ముఖ్య అతిథులుగా విచ్చేసి దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమం బల్లెం భారతమ్మ లక్ష్మయ్యగారి నేతృత్వంలో ఆలయ కమిటీ పర్యవేక్షణలో నిర్వహించారు. ఉదయం 6.00 గంటలకు స్వామి వారికి మేల్కొలుపు, అభిషేకము, ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించారు. తదుపరి గీతామందిర్ బృందం వారిచే భగవద్గీత పారాయణము, భజన కార్యక్రమము నిర్వహించారు. తదుపరి ఆలయకమిటి వారి ఆధ్వర్యంలో భక్తులందరికి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో భగవద్గీత బృందం సభ్యులు శిరీష, శీలవతి, శమంత, స్రవంతి, కవిత, శశికళ, మాధవి, జగదీశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు చిదానందం, గాజుల కృష్ణ, లక్ష్మయ్య, విజయ్ కుమార్, ఈశ్వరయ్య, మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రామన్న, అనిల్, అఖిల్, అంజి గౌడ్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం 4లో శనివారం సర్పంచ్ మామిడి రాజు అధ్యక్షతన గ్రామస్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. సమావేశంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు, ఆరోగ్య సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు. 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడీకి పంపించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు కేంద్రంలో అందించే భోజనాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కిశోర బాలబాలికలు సమతుల్య ఆహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు. గ్రామంలో పోషకాహార కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.

## జేఏసీ ఆధ్వర్యంలో పలువురు మంత్రులకు ఎమ్మెల్యే మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

నల్లబెల్లి ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక



నల్లబెల్లి బస్టాండ్ల ఆవరణంలో మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రొఫెసర్ కోదండరామ్, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది నల్లబెల్లి మండల జేఏసీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జేఏసీ మండల చైర్మన్, విద్యార్థి జెఎసి కన్వీనర్ వేముల రాజు మామిండ్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పిసిసి రాష్ట్ర అధ్యక్షులు హోదాలో ఎనుముల రేవంత్ రెడ్డి ఆనాడు ఇచ్చినట్టే హామీలలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, వారికి గుర్తింపు కార్డుల తో పాటు 250 చదరపు గజాల ఇంటి స్థలం తో పాటు, అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది ఇట్టి హామీకి అనుకూలంగానే నిన్నటి రోజున టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలంగాణ ఉద్యమకారుడు సిరిపురం యాదన్న అమరత్వాన్ని గుర్తు చేసుకుంటూ,ఈ నెల ఆఖరిలోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని వారన్నారు ఇట్టి విషయాన్ని స్వాగతిస్తూ పాలాభిషేకశీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ అధికార ప్రతినిధి ఆకుల సాంబ రావు బట్టు సాంబయ్య ,పెద్ద ఐలయ్య , కొయ్యడ కుమారస్వామి ఎన్నమల నర్సన్న, ప్రభాకరు పల్లికొండ రవి ,తంగెళ్ల భాస్కర్ , వేణు, ఓదెల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆరెకుల సంఘం నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా ఇంగోలి రాజేష్ ప్రధాన కార్యదర్శి గాజుల పాటి కిషన్ రావు

నల్లబెల్లి ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక



నందిగామ ఆరె కుల సంఘశీ కుల పెద్దమనిషి కుల పెద్దలు అందరు కలిసి నూతన కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు: ఇంగోలి రాజేష్, ఉపాధ్యక్షులు: మోర్తాల రఘుపతి ప్రధాన కార్యదర్శి: గాజులపాటి కిషన్ రావు, సహాయ కార్యదర్శి,: మోరె సత్యం, తిమ్మాపురం శివ, కోశాధికారి: దుర్గనాల రాజు, సభ్యులు: కొల్లూరి రాజు, వడిజె తరుణ్, డుకిరే నవీన్, నాగులగాని శ్రీనివాస్, చెట్టుపెల్లి రాజేందర్, వర్నె యువరాజ్, వరికెల శ్రీకాంత్, వాడు కారి హరీష్ , తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డికి వచ్చేందుకు బీజేపీ నేతల యత్నం

- ఎక్కడికక్కడ అడ్డుకుంటున్న పోలీసులు

కామారెడ్డి, ఫిబ్రవరి 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిలో ఎమ్మెల్యే కేవీఆర్, షబ్బీర్‌అలీ మధ్య ఆరోపణలు.. ప్రత్యారోపణలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారాయి. దీంతో పలువురు బీజేపీ నేతలు కామారెడ్డికి వచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కామారెడ్డిలో ఎమ్మెల్యే కేవీఆర్, షబ్బీర్‌అలీ మధ్య ఆరోపణలుప్రత్యారోపణలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారాయి. స్థానికంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలభూముల విషయమై బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మూడు రోజులుగా ఒకరి పై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఉన్నారు. తాజాగా శనివారం స్థానిక శిశుమందిర్ వద్ద కలుద్దామని సవాల్ విసురుకున్నారు. దీంతో పట్టణంలో ఉద్రిక్తత నెలకొంది.

**బీజేపీ చీఫ్ రాంచందర్ రావు హౌస్ అరెస్ట్..**

ఎమ్మెల్యేకు మద్దతుగా బీజేపీ నేతలు కామారెడ్డి పట్టణానికి రావాలని నిర్ణయించారు. అయితే జిల్లాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. కామారెడ్డికి బయలుదేరిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును హౌస్ అరెస్ట్ చేసినట్లుగా తెలుస్తోంది. అలాగే నిజామాబాద్ మాజీ



ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణను భిక్కనూర్ టోల్ ప్లాజా వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మిగతా నాయకులు కూడా కామారెడ్డికి రాకుండా పోలీసులు ఎక్కడికక్కడ అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కామారెడ్డిలో ఏం జరగబోతుంది అనేది చర్చనీయాంశంగా మారింది.

# కామారెడ్డిలో హై టెన్షన్.. ఎమ్మెల్యే ఇంటివద్ద భారీ బందోబస్తు

- కామారెడ్డిలో హైటెన్షన్ నెలకొంది. కాంగ్రెస్, బీజేపీ నేతల సవాళ్లతో రాజకీయం వేడెక్కింది

కామారెడ్డి ,ఫిబ్రవరి 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిలో హైటెన్షన్ నెలకొంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆస్తుల విషయంలో చర్చకు రావాలని కాంగ్రెస్ నాయకులు సవాల్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై తాను చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిప్రకటించడంతో ఉద్రిక్తత నెలకొంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల అంశం చర్చనీయాంశంగా మారింది. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆస్తుల విషయంలో ఇటీవల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పై ఆరోపణలు చేశారు. దీని పై చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే చెప్పడంతో కామారెడ్డిలో హై టెన్షన్ నెలకొంది. శనివారం ఉదయం నుంచే పోలీసులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్, సరస్వతి శిశుమందిర్, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద భారీగా మోహరించారు. కళాశాల వద్ద బందోబస్తును జిల్లా



అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు.

# మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ పై జిల్లా స్థాయి శిక్షణ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 21

జిల్లాలో మీసేవ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడమే లక్ష్యంగా ఐడీఓసి కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం జిల్లాలోని నయాబ్ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జీపీవోలకు మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ, మీసేవ కేంద్రాల్లో స్వీకరించే దరఖాస్తులను వేగవంతంగా మరియు పారదర్శకంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగం అత్యంత కీలకమని తెలిపారు. యాప్ ద్వారా క్షేత్రస్థాయిలోనే ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేసి తక్షణమే పోర్టల్‌కు అప్‌డేట్ చేయవచ్చని వివరించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా అధికారులు దరఖాస్తుదారుల నివాసానికి వెళ్లి సంబంధిత వివరాలను యాప్‌లో నమోదు చేయడం, జియో-ట్యాగ్‌తో కూడిన లైవ్ ఫోటోలను అప్‌లోడ్ చేయడం వల్ల నకిలీ దరఖాస్తులకు అవకాశం లేకుండా పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. భౌతిక ఫైళ్ల కదలిక అవసరం లేకుండా పూర్తిగా డిజిటల్ విధానంలోనే పరిశీలన పూర్తయ్యే విధంగా వ్యవస్థ ఉండటంతో, ముఖ్యంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల దరఖాస్తులు త్వరితగతిన ఆమోదం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.యాప్ ద్వారా సేకరించిన సమాచారం నేరుగా మీసేవ పోర్టల్‌కు



అనుసంధానమై డేటా తక్షణమే అప్‌డేట్ అవుతుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లాలోని సుమారు 160 మంది జీపీవోలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, 40 మంది నయాబ్ తహసీల్దార్లు 15 మంది ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. యాప్ డౌన్‌లోడ్ విధానం,లాగిన్ ప్రక్రియ, ఫీల్డ్ వెరిఫికేషన్ నమోదు, ఫోటో అప్‌లోడ్, రిపోర్ట్ సమర్పణ తదితర అంశాల పై ప్రదర్శనతో కూడిన సమగ్ర అవగాహన కల్పించారు. అధికారుల సందేహాలకు వివరణాత్మక సమాధానాలు అందించి, యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో మీసేవ సేవలను మరింత పారదర్శకంగా సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు నాణ్యమైన సేవలను వేగవంతంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ పున:ప్రతిష్ట మహోత్సవం






- శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి
- విగ్రహ పున: ప్రతిష్టాపకులు“

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 తెలంగాణ పత్రిక :

జిల్లాలోని రేగొండ మండలం కొడవటం గ్రామంలో పురాతన దేవాలయం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నల్లరాయితో నిర్మాణం మరమత్ పనులను చేపట్టారు. ఈ దేవాలయం అభివృద్ధి పనులను 12.15 కోట్లతో నిర్మాణం చేపట్టారు. జాతర సమీపిస్తున్న సందర్భంగా ఈనెల 8న సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పనులను ప్రారంభించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహపున: ప్రతిష్టాపన కార్యక్రమం ఈనెల 17 నుండి ప్రత్యేక పూజలు ప్రారంభమై శనివారం విగ్రహ పున: ప్రతిష్టాపన ప్రతిష్టాపనకు కావలసిన అన్ని ఏర్పాట్లు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఆలయపున: ప్రతిష్టాపనకు శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా మేళ తాళాలతో వేద పండితులచే వేద మంత్రముల సాక్షిగా ప్రతిష్టాపన కార్యక్రమం ఎంతో వైభవంగా చేపట్టడం జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి భక్తులకు కొంగుబంగారంగా కొలువుదీరి భూలోకంలోని ప్రజలందరినీ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పాడిపంటలతో తులతూవుతుండే విధంగా కంటికి రెప్పలాగా కాపాడుకునే నరసింహస్వామి ఆశీస్సులతో అందరూ బాగుండాలని కోరుకుంటూ విగ్రహ పున : ప్రతిష్టాపన చేసిన శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి భూమిపై ఉన్న జీవులన్నింటికీ ఆ స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఈ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ నామినేని సంపత్ రావు, ఆలయ ఏఓ మహేష్, రిటైర్డ్ అదనపు ఎస్పీ కట్టంగూరి రామ్ నర్సింహారెడ్డి, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారండిఎస్పి సూర్యనారాయణ, గణపురం సిఐ కరుణాకర్ రావు, చిట్యాల సిఐ మహేష్ వేద పండితులు సుబ్రహ్మణ్యస్వామి, కృష్ణమాచార్యులు, గ్రామ సర్పంచులు, ఆలయ అభివృద్ధికి సహకరించిన పలువురికి శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి వారిచే ఆశీర్వచనములు అందించి సన్మానించినారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చిన్న జీయర్ స్వామి వారికి శ్రీ లక్ష్మీ నరసింహ సింహస్వామి చిత్రపటాన్ని అందజేశారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో లక్ష్మీనరసింహస్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వాములను దర్శించుకున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి





కామారెడ్డి,ఫిబ్రవరి 21.( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన కదిరే పద్మ-రాశీరెడ్డి ల కుమారుడు వంశీధర్ రెడ్డి- నందినిల వివాహం కెవిఎస్ గార్డెన్ కామారెడ్డిలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బిక్నూర్ మండలం తిప్పాపూర్ గ్రామ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మందుగుల కల్పన-శ్రీనివాస్ రెడ్డిల కుమార్తె జ్యోత్స్న- చంద్రకాంత్ రెడ్డి ల వివాహానికి హాజరై నూతన వధువులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు అనంతరెడ్డి, ఆడశీ శంకర్ రెడ్డి, నర్సారెడ్డి, సిద్ధారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, అబ్రబోయిన రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎఫ్ ఆర్థిక సాక్షరత కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ వీణవంక విద్యార్థుల ప్రతిభ..




వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 21 ( తెలంగాణ పత్రిక).

అమెరికన్ ఇండియా ఫౌండేషన్ (ఏఐఎఫ్) ఆధ్వర్యంలో, ఐ సి ఈ సంస్థ సహకారంతో జెడ్ పి హెచ్ ఎస్ చెల్పూర్ యందు నిర్వహించిన ఫైనాన్సియల్ లీటరసీ ప్రోగ్రాం (ఎఫ్ ఎల్ ఐ పి) అన్యువల్ షేర్ అవుట్ ఈవెంట్ లో జెడ్ పి హెచ్ ఎస్ వీణవంక పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన విద్యార్థులు శివరాత్రి సాయిశరణ్య, దొడ్డ సంతోషిని, ఆయేషా, వర్షిత, శ్రీజ పాల్గొని ఆర్థిక సాక్షరత, బాధ్యతాయుత ఆర్థిక నిర్వహణ, భవిష్యత్ ప్రణాళికలపై తమ మోడల్స్ ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు వారికి సర్టిఫికెట్, మెడల్స్ లను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి విద్యార్థుల ను అభినందిస్తూ, నేటి కాలంలో ఆర్థిక సాక్షరత ఎంతో అవసరమని, ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో బాధ్యతాయుత ఆలోచన, ప్రణాళికా దృష్టి మరియు జీవిత నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు.పాఠశాల స్థాయిలోనే ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు ఏఐఎఫ్ వంటి సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.

## రైతు ఉత్పత్తి దారుల సహకార సంఘానికి కేంద్ర ప్రభుత్వం ఉచితంగా హార్వెస్టర్ బేలర్ రోటి మేకర్ సరఫరా




వెల్దుర్తి మండల ప్రతినిధి,ఫిబ్రవరి 21 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలో రైతు ఉత్పద్దార్ల సహకార సంఘానికి కేంద్ర ప్రభుత్వం నుండి సంఘం స్వయం సమృద్ధి సాధించడానికి పూర్తి ఉచితంగా శనివారం హార్వెస్టర్, వరిగడ్డి చుట్టలు చుట్టే యంత్రం,రోటి మేకర్ యంత్రాలను సరఫరా చేయడం జరిగిందని సంఘ అధ్యక్షులు వెంకటరమణ తెలిపారు. వ్యవసాయ రంగానికి ఉపయోగపడే యంత్రాలను లీజుకు ఇచ్చి వచ్చిన ఆదాయంతో సంఘం అభివృద్ధి కోసం వెచ్చిస్తామని వెంకటరమణ తెలిపారు. సంఘానికి కేంద్ర ప్రభుత్వం ఉచితంగా వ్యవసాయ పనిముట్లు అందజేయడం కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తోట నరసింహులు పెంటారెడ్డి తో పాటు మరికొందరు పాల్గొన్నారు.